RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

VOLUME : 15 ISSUE : 365 CHIEF EDITOR : KANCHERLA SANDEEP KUMAR VISAKHAPATNAM 24-7-2025 Pages 8 Rs: 2-00

సంపుటి : 15 సంచిక : 365 చీఫ్ ఎడిటర్ : కంచర్ల సందీప్ కుమార్ విశాఖపట్నం 24-7-2025 పేజీలు 8 రూ. 2.00

విలేకరులు కావలెను

సిటిజన్ టైమ్స్

CITIZEN TIMES TELUGU DAILY

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్రప్రదేశ్‌లో, తెలంగాణ అన్ని జిల్లాలలో ఉన్న

మండలాల వారీగా రిపోర్టర్‌లు, ఇంఛార్జ్‌లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9966447776, 9100468696.

## 'హరిహర వీరమల్లు' సూపర్‌హిట్ కావాలని కోరుకుంటున్నా



అమరావతి, సిటిజన్ టైమ్స్

'హరిహర వీరమల్లు' సినిమా సూపర్‌హిట్ కావాలని కోరుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్టు పెట్టారు. "పవన్ కల్యాణ్ అభిమానులు, ప్రేక్షకులు ఎంతో కాలంగా ఎదురు చూసిన 'హరిహర వీరమల్లు' చిత్రం విడుదల సంద ర్భంగా నా శుభాకాంక్షలు

తరువాయి 2లో..

## నారా లోకేశ్ చొరవతో... విశాఖకు పెట్టుబడుల వెల్లువ!

### చంద్రబాబు అధ్యక్షతన 9వ ఎస్ఐపీబీ సమావేశం

### నాలుగు భారీ ప్రాజెక్టులకు ఆమోదం

### ఐటీ రంగంలో రూ.20,216 కోట్ల పెట్టుబడులు... 50,600 ఉద్యోగాలు కల్పన



విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్

ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పేరుమోసిన కంపెనీలు వస్తున్నాయి. తద్వారా విశాఖ మహానగర రూపు రేఖలు మారబోతున్నాయి. అమరావతి సచివాల యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధ వారం జరిగిన 9వ ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో ఐటీ రంగంలో రూ.20,216 కోట్ల పెట్టుబడులు... 50,600 ఉద్యోగాలు కల్పించే నాలుగు భారీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. గత ఏడాది కాలంలో మంత్రి లోకేశ్ చేస్తున్న కృషితో విశాఖ ఐటీ హబ్ గా రూపుదిద్దుకోనుంది. ఇటీవల మంత్రి లోకేశ్ బెంగుళూరు పర్యటన సందర్భంగా 35 వేల ఉద్యోగాలు కల్పించే రెండు ప్రముఖ సంస్థలతో ఒకేరోజు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ రెండు సంస్థలకు తాజాగా జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో పచ్చజెండా ఊపారు. ఆ

తరువాయి 2లో..

## చంద్రబాబు, లోకేశ్ లకు కృతజ్ఞతలు

### విశాఖలో పవన్ కల్యాణ్ -రేపు హరిహర వీరమల్లు రిలీజ్

విశాఖలో ఈవెంట్... హాజరైన పవన్ కల్యాణ్

ఏపీలో టికెట్ రేట్లు పెంచుకునేందుకు

చంద్రబాబు అవకాశం ఇచ్చారని వెల్లడి

సినిమా విజయవంతం కావలంటూ

లోకేశ్ పోస్టు పెట్టారని వివరణ



విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్

పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రం హరిహర వీరమల్లు రేపు (జులై 24) ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో,

తరువాయి 2లో..

## పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం...

### పోస్టర్ విడుదల చేసిన మంత్రి నాదెండ్ల

ఏపీలో పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమం

మంత్రి నాదెండ్ల అధ్యక్షతన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం

త్వరలో పీ4 వెబ్ సైట్ ప్రారంభం




న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

ప్రపంచ దేశాలకు పెద్ద సవాలుగా మారిన పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీ4 పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం' అనే సమగ్ర విధానాన్ని రూపొందించిందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళవారం నాడు సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం అనంతరం ఆయన అధికారులతో కలిసి పీ4 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం వివరాలతో త్వరలో వెబ్‌సైట్‌ను కూడా

తరువాయి 2లో..

## శ్రీశైలంలో 2 గేట్ల ద్వారా నీటి విడుదల



న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి ప్రవాహం కొనసాగుతుం డడంతో శ్రీశైలం జలాశయం నుంచి బుధవారం నీటిని దిగు వకు విడుదల చేశారు. 2 గేట్లను 10 అడుగుల మేర పైకెత్తి 54,956

తరువాయి 2లో..

## ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని కేంద్రం చెబుతుందా? అని వ్యాఖ్య

కేంద్ర ప్రభుత్వం అలా చెప్పదు.. కానీ అదే నిజమన్న రాహుల్ గాంధీ

కాల్పుల విరమణ చేయించినట్లు

25 సార్లు ట్రంప్ చెప్పారని వ్యాఖ్య



న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

భారత్ - పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటివరకు పాతికసార్లు

తరువాయి 2లో..

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం

అందుకోసం భాజపా మెడలు వంచుతాం

బీసీల్లో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు కల్పించడంపై ఆ పార్టీది తొండి వాదన

గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్రల్లోనూ ముస్లింలకు రిజర్వేషన్లు

ఆ విషయం అమిత్‌షా కూడా చెప్పారు

అది తప్పయితే పార్టీ నుంచి ఆయన్ను బహిష్కరించండి

ఉపరాష్ట్రపతిగా దత్తాత్రేయకు అవకాశం ఇవ్వాలి -దిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి



న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

కేంద్ర ప్రభుత్వంలో ఉన్న భాజపా మెడలు వంచైనా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు సాధించి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు. బీసీల్లో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు అమలుచేయడాన్ని అంగీకరించబోమన్న భాజపాది తొండి వాదన అని కొట్టిపారేశారు. బుధవారం ఇక్కడి తన అధికార నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. "బీసీ రిజర్వేషన్లపై శాసనసభలో చర్చ జరిగినప్పుడు భాజపా ఎమ్మెల్యేలు మద్దతు పలికారు. కానీ ఆ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు మాత్రం అందులోంచి ముస్లింలను తొలగించాలని వితండవాదం

తరువాయి 2లో..





## ఆగస్టు 23 వరకు పాక్ విమానాలపై బ్యాన్ పొడిగింపు

న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ ప్రకటన ఆగస్టు 24 వరకు భారత ఎయిర్‌లైన్స్‌పై నిషేధాన్ని పొడిగించిన పాక్ భారత్ తన గగనతలాన్ని ఉపయోగించి పాకిస్థాన్ నడిపే విమానాలపై నిషేధాన్ని పొడిగించింది. ఆగస్టు 23 వరకు పాక్ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశించకుండా బ్యాన్‌ను పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ ఎక్స్ (ట్విట్టర్)లో ఈ విషయాన్ని తెలియజేశారు. "పాకిస్థాన్ విమానాలు భారత గగనతలంలోకి ప్రవేశిం చకుండా పరిమితం చేస్తున్న

తరువాయి 2లో..

## తెలుగు రాష్ట్రాల్లో 'పీఎం కుసుమ్' కార్యరూపం దాల్చలేదు



న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్

పీఎం కుసుమ్ పథకం కింద ఏపీ, తెలంగాణలకు మంజూరైన సోలార్ పంపుల్లో ఒక్కటీ ఏర్పాటు చేయలేదని కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద యశో నాయక్ తెలిపారు. ఈ మేరకు లోక్‌సభలో బుధ వారం ఆయన ఓ ప్రశ్నకు సమాధానమిచ్చారు. తెలం గాణకు కాంపోనెంట్-ఏ కింద 1,450 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్ మంజూరు చేయగా, ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. ప్లాంట్ బీ కింద రైతుల పొలాల్లో అమర్చేందుకు 20 వేల సోలార్ పంప్‌లు మంజూరవ్వగా.. ఒక్కటీ ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. కాంపోనెంట్-సి కింద 28

తరువాయి 2లో..

## ఎడిటోరియల్

# విశాఖ అంటే పవన్ కి ఆ రెండేనట !

విశాఖ పేరు చెప్పగానే తనకు రెండే గుర్తుకు వస్తాయని జనసేన్ ఆధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖ తనను సినీ హీరోగా చేసింది అని అన్నారు. విశాఖలోనే తన నట శిక్షణ సాగిందని ఆయన ముప్పయ్యేళ్ళ క్రితం నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. విశాఖ తనలోని బిడియాన్ని భయాన్ని పోగొట్టి వెండి తెర మీద కథానాయకుడిగా తలెత్తుకుని తిరిగేలా చేసింది అన్నారు. అందుకే విశాఖ అంటే తనకు ఎంతో అభిమానం అన్నారు. సినీ జీవితాన్ని ప్రసాదించిన విశాఖను ఈ విధంగా గుర్తు పెట్టుకుంటానని అన్నారు. అయితే మూడేళ్ళ క్రితం విశాఖలో తనను బంధించి నలిపివేసిన నాటి కక్షపూరిత రాజకీయాన్ని గుర్తు పెట్టుకుంటాను అన్నారు. పవన్ 2022 అక్టోబర్ లో విశాఖలో పర్యటించారు. ఆ సమయంలో విశాఖ తీర ప్రాంతంలో ఉన్న ఒక హోటల్ లో పవన్ విడిది చేశారు. ఆయన ఆ హోటల్ నుంచి బయటకు రానీయకుండా పోలీసులతో బంధించారు. దాంతో పవన్ ఒక రోజుకు పైగా ఒక హోటల్ గదిలోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ సంఘటన అప్పట్లో అతి పెద్ద సంచలనంగా మారింది. విశాఖలో జరిగిన హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ ఫంక్షన్ కి వచ్చిన పవన్ ఏయూ వేదికగా జరిగిన సభలో విశాఖకు సంబంధించి ఈ రెండు సంఘటనలను ముందుంచారు. విశాఖ గురించి చెప్పాలంటే ఈ రెండూ తనకు చప్పున గుర్తుకు వస్తాయని అన్నారు. ఇందులో ఒకటి సినిమాకు సంబంధించినది మరోటి రాజకీయానికి సంబంధించినది. ఇక పవన్ లోని హీరోని విశాఖ ఏ విధంగా ఎలివేట్ చేసిందో రాజకీయ నేతగా ఆయన రూట్ ఆ నిర్భంధము తరువాత ఒక్కసారిగా మారిపోయింది. దాంతో పవన్ కళ్యాణ్ కి విశాఖ రెండు కీలక రంగాలలో రాచబాట వేసింది అని అంటున్నారు. పవన్ ఇంకా విశాఖ గురించి చెబుతూ తాను ఏమీ కాని రోజులలో విశాఖ వచ్చి సత్యానంద్ వద్ద శిక్షణ పొందాను అన్నారు. ఆ రోజులలో తాను విశాఖలోని అన్ని వీధులను తిరిగేవాడిని అన్నారు. అలా సంగం శరత్ థియేటర్ల ప్రాంతంలో ఎక్కువగా తిరిగేవాడిని అన్నారు. తన అన్నయ్య చిరంజీవి తనను సత్యానంద్ మాస్టార్ చేతిలో పెట్టారని తాను ఆయన తీర్చిదిద్దిన వాడిని అన్నారు. ఒక ఆడపిల్లలా సిగ్గుతో ఉన్న తనను ఆయన చేరదీసి ఎంతో ధైర్యం చెప్పారని పవన్ నాటి రోజులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తనకు నట శిక్షణ ఇచ్చిన గురువు సత్యానంద్ మాస్టర్ ని పవన్ సత్కరించి వేదిక మీదనే ఆయన పాదాలకు నమస్కారం చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను మరో ఏడాదితో థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ కాబోతున్నాను అని పవన్ అన్నారు. 1996లో పవన్ సినీ రంగ ప్రవేశం జరిగింది. 2026 నాటికి ఆయన ముప్పయ్యేళ్ళు పూర్తి చేసుకుంటారు.

# పేదరికం లేని సమాజమే కోసమే పీ4 విధానం...

అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు.

**ఎన్నారైలు, తెనాలి వాసుల భాగస్వామ్యం**

ఈ కార్యక్రమంలో ఎన్నారైలు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన తెనాలి వాసుల సహకారం తీసుకుంటామని, వారిని భాగస్వాములుగా మార్చే ప్రణాళికను చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. దీని ద్వారా ఎక్కువ మంది మహిళలకు, యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు.

**2047 విజన్... 2029 నాటికి 50 లక్షల కుటుంబాలకు మద్దతు**

కూటమి ప్రభుత్వం 2047 విజన్‌లో భాగంగా, 2029 నాటికి 50 లక్షల కుటుంబాలను పేదరికం నుంచి అభివృద్ధి వైపు నడిపించేందుకు ఈ బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించిందని మంత్రి వివరించారు. పేదల సంక్షేమం, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించి వారికి అవసరమైన మద్దతు కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. నిరుపేద కుటుంబాలను "బంగారు కుటుంబాలుగా" మార్చడమే పీ4 ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

**తెనాలి నియోజకవర్గంలో పీ4 అమలు**

తెనాలి నియోజకవర్గంలో సుమారు 14,280 బంగారు కుటుంబాలను ఇప్పటికే గుర్తించామని, వారికి అండగా నిలిచేందుకు 376 మంది వ్యక్తులు ముందుకు వచ్చారని మంత్రి నాదెండ్ల తెలిపారు. వీరు దాదాపు 3,289 మందిని దత్తత తీసుకున్నారని చెప్పారు. డేటా వెరిఫికేషన్ అనంతరం, వీరి సహాయంతో ఆ కుటుంబాలకు ఉపాధి, విద్యకు తోడ్పాటు, వ్యవసాయ సాగు మార్కెటింగ్, బ్యాంకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి వైద్య సహాయం వంటి అంశాల్లో సహాయం అందించడం జరుగుతుందన్నారు. త్వరలో తెనాలిలో మార్గదర్శకులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ యాక్షన్ ప్లాన్ తెనాలి నియోజకవర్గానికి ఒక రోడ్ మ్యాప్‌గా మారుతుందని మంత్రి నాదెండ్ల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, తెనాలి ఎమ్మార్వో గోపాలకృష్ణ, కొల్లిపర ఎమ్మార్వో జి. సిద్ధార్థ, తెనాలి ఎంపీడీవో దీప్తి, కొల్లిపర ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

### నారా లోకేశ్ చొరవతో...

# విశాఖకు పెట్టుబడుల వెల్లువ!

రోజున ఎంఓయూలు కుదుర్చుకున్న సత్వ డెవలపర్స్ సంస్థ విశాఖ మధురవాడలో రూ.1500 కోట్ల పెట్టుబడులు, 2 5 వేల ఉద్యోగాలు.. ఏఎన్ఎస్ఆర్ సంస్థ రూ.1000 కోట్ల గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ని ఏర్పాటుచేయడం ద్వారా 10 వేలమందికి ఉద్యోవగాశాలు కల్పించనుంది. అదేవిధంగా ఎస్ఐపీబీ ఆమోదించిన మరో ప్రముఖ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో డేటా సెంటర్ పై మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనిద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఇదిలావుండగా విశాఖ ఎండాడలో బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.1,250కోట్లతో వరల్డ్ ట్రేడ్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. తాజా ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ఈ సంస్థ ద్వారా 15 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రఖ్యాత ఐటీ సంస్థలైన టిసీఎస్ (12 వేల ఉద్యోగాలు), కాగ్నిజెంట్ (రూ.1,583కోట్ల పెట్టుబడి, 8 వేల ఉద్యోగాలు) త్వరలో విశాఖ కేంద్రంగా తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. గత ఏడాది కాలంగా మంత్రి లోకేశ్ అవిశ్రాంత కృషితో రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటాసెంటర్లపై లక్షకోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 95 ప్రముఖ సంస్థలు ముందుకు వచ్చాయి. గత ఏడాది నవంబర్ లో లోకేశ్ చేసిన పెట్టుబడుల యాత్ర, జనవరిలో దావోస్ వేదికగా వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో జరిపిన చర్చలు ఫలవంతమై రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. ఐదేళ్లలో యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని సాకారం చేసేందుకు... పెట్టుబడులు, ఉపాధి కల్పన సబ్ కమిటీ చైర్మన్ గా మంత్రి లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు సాకారమవుతున్నాయి.

### తెలుగు రాష్ట్రాల్లో 'పీఎం కుసుమ్'

# కార్యరూపం దాల్చలేదు

వేల వ్యక్తిగత పంపులు మంజూరైతే.. అవి కూడా కార్యరూపం దాల్చలేదని చెప్పారు. ఏపీకి కాంపోనెంట్ ఏ, బీల్లో ఏమీ మంజూరు కాలేదని, కాంపోనెంట్-సీలో ఫీడర్ లెవెల్ సోలారైజేషన్ కింద లక్ష కనెక్షన్లు మంజూరైనా.. ఇప్పటివరకు ఒక్కటీ ఏర్పాటు చేయలేదని వెల్లడించారు.

**ఏపీలో 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధి**

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఏపీలో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధికి ఎంపిక చేయగా, వాటిలో ఇప్పటివరకు సూళ్లూరుపేట స్టేషన్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన వాటి పనులు వేగంగా సాగుతున్నాయని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో అనంతపురం తెదేపా సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ఏపీలోని స్టేషన్ల అభివృద్ధికి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2,913 కోట్ల బడ్జెట్ కేటాయించామని వెల్లడించారు.

**జిల్లాల ఖనిజ ఫౌండేషన్ ఖాతాల్లో రూ.1,341 కోట్లు**

ఏపీలోని జిల్లాల ఖనిజ ఫౌండేషన్ ఖాతాల్లో రూ.1,341 కోట్ల నిధులున్నట్లు కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం లోక్‌సభలో నరసరావుపేట తెదేపా సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ ఫౌండేషన్‌కు రూ.68.15 కోట్లు వసూలైతే, రూ.174.64 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అత్యధికంగా వైఎస్సార్ కడప జిల్లా ఖాతాలో రూ.240.29 కోట్లు, కృష్ణా జిల్లా ఖాతాలో రూ.179 కోట్లు, ప్రకాశం జిల్లా ఖాతాలో రూ.164 కోట్లు, నంద్యాలలో రూ.114.44 కోట్ల నిల్వలున్నట్లు వివరించారు.

**ఐదేళ్లలో 28.6 లక్షల టన్నుల క్వార్ట్జ్ ఖనిజం ఉత్పత్తి**

ఏపీలో గత ఐదేళ్లలో 28.6 లక్షల టన్నుల క్వార్ట్జ్ ఖనిజం ఉత్పత్తి అయినట్లు కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. హిందూపురం తెదేపా సభ్యుడు బీకే పార్థసారథి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. 2020-21లో 5.2, 2021-22లో 4.8, 2022-23లో 7.2, 2023-24లో 9.4, 2024-25లో రెండు లక్షల టన్నుల క్వార్ట్జ్ ఉత్పత్తయినట్లు చెప్పారు.

# చంద్రబాబు, లోకేశ్ లకు కృతజ్ఞతలు

విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తన సినిమాకు ఏపీలో టికెట్ రేట్లు పెంచుకునేందుకు చంద్రబాబు అవకాశం ఇచ్చారని, అలాగే, ఈ చిత్రం విజయం సాధించాలంటూ లోకేశ్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారని పవన్ వివరించారు. ఇక, పవన్ ఎక్కడికెళితే అక్కడే పుట్టాను అని చెప్పుకుంటాడు అంటూ కొందరు విమర్శిస్తుంటారని, వారు బావిలో కప్పల వంటి వారని,చ వారు అంతకుమించి ఆలోచించలేరని విమర్శించారు. తన పేరులోనే పవన్ (గాలి) అని ఉందని, తాను ఎక్కడైనా ఉంటానని అన్నారు. శాఖ నగరంతో తనకు మంచి అనుబంధం ఉందని, తాను చిత్ర పరిశ్రమలోకి వచ్చేముందు ఇక్కడే నటనలో ఓనమాలు దిద్దుకున్నానని వెల్లడించారు. బాల్యం నుంచి తనకు పెద్ద కోరికలంటూ ఏవీ ఉండేవి కావని, కానీ ఎక్కడైనా అన్యాయం జరిగితే తిరగబడాలని అనిపించేదని చెప్పారు. సినిమాల్లోకి వచ్చి డబ్బు సంపాదించాలని ఎప్పుడూ అనుకోలేదని, ఓ దశలో నటన కన్నా ఫిలిం మేకింగ్ పైనే ఎక్కువ ఆసక్తి ఏర్పడిందని పవన్ వివరించారు. తన దృష్టిలో కనిపించే దైవాలు అంటే అన్నా వదినలేనని, వాళ్లిద్దరూ తనను నమ్మారని వెల్లడించారు. ఇక హరిహర వీరమల్లు గురించి చెబుతూ, ఈ చిత్రానికి ఆద్యుడు క్రిష్ అని స్పష్టం చేశారు. ఈ కథను తీర్చిదిద్ది 30 శాతం షూటింగ్ కూడా చేశారని వివరించారు. క్రిష్ వ్యక్తిగత కారణాలతో ఈ సినిమా దర్శకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నా, జ్యోతికృష్ణ ఈ సినిమాను గట్టిగా ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. క్రిష్ విడుదల చేసిన టీజర్ తో ఈ సినిమాపై ఉన్న సందేహాలన్నీ కొట్టుకుపోయాయని అన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం

చేస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లపై కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచందర్‌రావులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న గుజరాత్, యూపీ, మహారాష్ట్రల్లో 40-50 ఏళ్ల నుంచి ముస్లిం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. హోంమంత్రి అమిత్‌షా కూడా ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అది తప్పయితే ఆయనను భాజపా నుంచి బహిష్కరించండి. లేదా సస్పెండ్ చేయండి. మోదీ పుట్టిన, ప్రాతినిధ్యం వహిస్తున్న గుజరాత్, ఉత్తర్‌ప్రదేశ్, ఆర్ఎస్ఎస్ పుట్టిన మహారాష్ట్రల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దుచేసిన తర్వాతే తెలంగాణలో ఆ డిమాండ్ చేయాలి. ఆ పార్టీకి ధైర్యం ఉంటే ఆ మూడు రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లను రద్దుచేసి చూపాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

**సెప్టెంబరు 30 లోపు అన్ని ఎన్నికలూ పూర్తిచేస్తాం**

'ఈ రిజర్వేషన్ల విషయంలో ఇండియా కూటమిలోని మిగిలిన పక్షాలను కూడా సమన్వయం చేసుకొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ ప్రజలకు న్యాయం చేయడానికి నేను ఇక్కడికొచ్చా. హైకోర్టు ఆదేశాల మేరకు 30 రోజుల్లో స్థానిక సంస్థల రిజర్వేషన్లను నిర్ణయించి సెప్టెంబరు 30 లోపు అన్ని ఎన్నికలూ పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. దాన్ని సాధించాలంటే రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. అందుకోసం దానిపై ఒత్తిడి తేవడానికి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్‌తోపాటు, ఇండియా కూటమి ఎంపీలను కలిసి రిజర్వేషన్లను సాధించి బలహీనవర్గాలకు న్యాయం చేయాలన్న లక్ష్యంతో దిల్లీకొచ్చా. అసెంబ్లీలో బిల్లులు చేసి కేంద్రానికి పంపిన విషయం గురించి గురువారం పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీని కలిసి వివరిస్తా. కాంగ్రెస్ ఎంపీలందరికీ కూడా ప్రజంటేషన్ ఇస్తా.

**వివరాలు అసెంబ్లీలో పెడతాం...**

మేం నిర్వహించిన కులగణనకు సంబంధించిన అన్ని వివరాలూ అసెంబ్లీలో వెల్లడించాం. ఆ తర్వాత ఏర్పాటు చేసిన స్వతంత్ర కమిషన్ మూడురోజుల క్రితం నివేదిక ఇచ్చింది. దానిపై మంత్రివర్గంలో చర్చించి అసెంబ్లీలో పెట్టి ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడిస్తాం. వాటిని బహిర్గతం చేసే ముందు న్యాయపరంగా ఎదురయ్యే సమస్యల గురించి చర్చించుకొని ఇవ్వాల్సి ఉంటుంది. వ్యక్తిగత వివరాలు బహిర్గతం చేయడానికి చట్టం అనుమతించదు. రాష్ట్రంలో 56.4% బీసీలు, 17.45% ఎస్సీలు, 10.8% ఎస్టీలు, 10.9% ఉన్నతవర్గాలు, ఏ కులమూ లేదని ప్రకటించుకున్నవారు దాదాపు 3.9% ఉన్నారు.

**అనడం.. పారిపోవడం భాజపాకు అలవాటు**

మూడు సాగు చట్టాలను రద్దు, జనగణనలో కులగణన అంశాలపై కేంద్రం దిగొచ్చింది. అనడం పారిపోవడం భాజపాకు అలవాటు. కేంద్ర ప్రభుత్వం 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చిన తర్వాత 50% మూలసూత్రమే వర్తించదు. దానికి కాలంచెల్లిపోయింది. ఇప్పుడు 60% రిజర్వేషన్లు అమలవుతున్నాయి" అని సీఎం పేర్కొన్నారు.

**దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చి భాజపా తన తప్పుల్ని సరిదిద్దుకోవాలి..:** ఉపరాష్ట్రపతి స్థానాన్ని తెలంగాణకు చెందిన ఓబీసీ నాయకుడు బండారు దత్తాత్రేయకు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. "రాష్ట్రపతి పదవికి వెళ్లాల్సిన వెంకయ్యనాయుడిని ఇంటికి పంపారు. దత్తాత్రేయ లోక్‌సభ స్థానాన్ని తీసుకొని కిషన్‌రెడ్డికి... బండి సంజయ్ అధ్యక్ష స్థానాన్ని తొలుత కిషన్‌రెడ్డికి, ఇప్పుడు రామచందర్‌రావుకు ఇచ్చారు. అటు తెలుగువారికి, ఇటు వెనుకబడిన వర్గాలకు అన్యాయంచేసిన భాజపా ఇప్పుడు దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చి తన తప్పుల్ని సరిదిద్దుకోవాలి" అని అన్నారు. దత్తాత్రేయ అభ్యర్థిత్వానికి ఇండియా కూటమి మద్దతు ఇస్తుందా అన్న ప్రశ్నకు బదులిస్తూ ఆ విషయం తనకు తెలియదని, తాను తెలంగాణ ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నానని అన్నారు. భాజపా పెద్దలు దిల్లీలో ఎదిగిన తెలుగు నాయకత్వాన్ని పక్కకు తప్పించి మాకు ప్రాతినిధ్యమే లేకుండా చేశారని ఆరోపించారు. కనీసం తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలైనా దత్తాత్రేయకు మద్దతు పలుకుతారా అన్న ప్రశ్నకు స్పందిస్తూ కాంగ్రెస్ ఎంపీలు కేరళ, తెలంగాణ అని వేర్వేరుగా ఉండరని, అంతా కాంగ్రెస్‌కు చెందినవారే కాబట్టి దానిపై కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. హిందీని దేశవ్యాప్తంగా రుద్దడానికి ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే రెండో భాషగా గుర్తింపు పొందిన తెలుగును కనీసం ఉత్తర్‌ప్రదేశ్, బిహార్‌లలో మూడో భాషగా అమలుచేసి చూపాలని డిమాండ్ చేశారు.

**ఎంపీ సీఎం రమేశ్ కంపెనీకి రోడ్ల కాంట్రాక్టు వచ్చిన మాట వాస్తవమే**

"రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో సొంత ఇళ్లలోని వారి ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ పరిస్థితి వచ్చిందంటే వారి మధ్య బంధాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. లోకేశ్‌ను కేటీఆర్ కలవడాన్ని నేను తప్పుబట్టలేదు. నేను పగటి పూట చంద్రబాబును కలిస్తే విమర్శించిన కేటీఆర్.. చీకట్లో లోకేశ్‌ను కలవడాన్ని ఏమంటారని మాత్రమే ప్రశ్నించా. భాజపా ఎంపీ సీఎం రమేశ్ నేతృత్వంలోని రిత్విక్ కంపెనీకి ఫ్యూచర్‌సిటీలో రోడ్ల కాంట్రాక్టు వచ్చిన మాట వాస్తవమే.

## మొదటి పేజీ తరువాయి

### 'హరిహర వీరమల్లు'

# సూపర్‌హిట్ కావాలని కోరుకుంటున్నా

మిత్రుడు పవన్ కల్యాణ్ కథానాయకుడిగా చరిత్రాత్మక కథాంశంతో రూపొందిన ఈ సినిమా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నా. డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. సమయాన్ని సర్దుబాటు చేసుకుని నటించిన ఈ చిత్రం అన్ని వర్గాలను ఆకట్టుకోవాలని ఆకాంక్షిస్తున్నా" అని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలపడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. "చంద్రబాబు గారితో గత పదేళ్లలో పలుమార్లు సమావేశమైనా ఎప్పుడూ సినిమాల ప్రస్తావన రాలేదు. ఈ రోజు 'హరిహర వీరమల్లు' గురించి చంద్రబాబు నాయుడు గారు ఆప్యాయంగా అందించిన ఆకాంక్ష ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది. ఆ మాటలు విజయ సంకేతాలు. నా బాధ్యతలు నిర్వర్తిస్తూనే సినిమాలో నటించే వెసులుబాటు ఇచ్చినందుకు, చిత్ర విజయాన్ని ఆకాంక్షించినందుకు చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ ఈ సినిమా విజయం అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు పోస్టు పెట్టిన సంగతి తెలిసిందే. పవన్ కల్యాణ్ స్వాగ్ తనకు చాలా ఇష్టమని, సినిమా కోసం ఎదురుచూస్తున్నా అని అన్నారు. పలువురు సినీ ప్రముఖులూ 'హరిహర వీరమల్లు' టీమ్‌కి విషెస్ తెలిపారు. కోహినూర్ డైమండ్ నేపథ్యంతో రూపొందిన ఈ సినిమాకి క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. గురువారం విడుదల కానుంది. ప్రభుత్వాల అనుమతి మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు థియేటర్లలో బుధవారం రాత్రి ప్రీమియర్ ప్రదర్శించారు. కొన్ని రోజుల పాటు.. టికెట్ ధరల పెంపునకూ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

# శ్రీశైలంలో 2 గేట్ల ద్వారా నీటి విడుదల

క్యూసెక్కులు, జలవిద్యుత్తు కేంద్రాల నుంచి 66,827 క్యూసెక్కుల ప్రవాహాన్ని వదులుతున్నారు. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 76,739 క్యూసెక్కుల వరద వస్తోంది. బుధవారం సాయంత్రం 6 గంటలకు శ్రీశైలం జలాశయం నీటిమట్టం 883.70 అడుగులు, నీటినిల్వ 208.2841 టీఎంసీలుగా నమోదైంది.

# ట్రంప్ వ్యాఖ్యలపై మరోసారి కేంద్రానికి రాహుల్ గాంధీ ప్రశ్న

చెప్పారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేవలం కాల్పుల విరమణ మాత్రమే కాదని, చర్చించాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు. "కేంద్రం ఏమని చెబుతుంది? ట్రంప్ కాల్పుల విరమణ చేయించారని చెబుతుందా? కానీ అలా చెప్పలేరు. అయితే అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు, మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు? అది ఆయన పని కాదు కదా, ప్రధానమంత్రి సమాధానం ఇవ్వడం లేదు" అని రాహుల్ గాంధీ అన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అన్నారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే, ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణుయుద్ధం వరకు వెళ్లలేదని అన్నారు.

# పాకిస్థాన్ విమానాలపై నిషేధాన్ని పొడిగించిన భారత్

ఎయిర్‌మెన్ నోటీసును అధికారికంగా ఆగస్టు 23 వరకు పొడిగించడం జరిగింది. ప్రస్తుత భద్రతా ప్రోటోకాల్‌కు అనుగుణంగా ఇది ఉంటుంది" అని మంత్రి తెలిపారు. దాయాది దేశం తన గగనతలంలో భారతీయ విమానాలపై నిషేధాన్ని పొడిగిస్తూ గత వారం తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి భారత్ ఈ చర్య తీసుకుంది. ఆగస్టు 24 వరకు భారత ఎయిర్‌లైన్స్‌పై బ్యాన్‌ను పొడిగించినట్లు పాకిస్థాన్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ (పీఏఏ) గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నిషేధం భారత సైనిక, పౌర విమానాలన్నింటికీ వర్తిస్తుందని తెలిపింది. ఈ బ్యాన్ ఆగస్టు 24 ఉదయం 5:19 గంటల వరకు (భారత కాలమానం ప్రకారం) అమలులో ఉంటుందని పీఏఏ తెలియజేసింది. మొదట ఈ నెల 24 వరకు పాకిస్థాన్ విమానాలకు భారత్ తన గగనతలాన్ని మూసివేసింది. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన నేపథ్యంలో ఇండియా తొలుత ఏప్రిల్ 30న ఈ ఆంక్షలను విధించింది. ఆ తర్వాత ఈ బ్యాన్‌ను జులై 24 వరకు పొడిగించింది. ఈ గడువును ఇప్పుడు మళ్లీ ఆగస్టు 23 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.

# పి జె ఆర్ ఎస్‌లో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి.

## వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులను, వార్డు కార్యదర్శులను ఆదేశించిన జీవీఎంసీ కమిషనర్.





**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,జూలై 23:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పిజెఆర్ఎస్) వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, డిసిఆర్ ఎస్. శ్రీనివాసరావు లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం నుండి అన్ని విభాగాల ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లు ,ఇతర అధికారులు వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జే ఆర్ ఎస్) లో పెండింగ్ ల ఉన్న ఫిర్యాదులను మూడు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. వార్డ్ సచివాలయాల వారీగా అడ్మిన్ కార్యదర్శులు పరిష్కరించవలసిన ఫిర్యాదులు గత 30 రోజుల నుండి వారి లాగిన్ లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరిం చాలని, ఏ విభాగానికి సంబంధించిన ఫిర్యాదును ఆ విభాగాధిపతులు వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పల్లంరాజు, ప్రధాన వైద్యాధికారి ఈ.ఎన్.వి.నరేష్ కుమార్ , ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ .ప్రభాకర్ రావు ,పిడి-యూసీడీ పి ఎం.సత్యవేణి, డి సి ఆర్ శ్రీనివాస రావు లను ఆదేశించారు. ముఖ్యంగా ఫిర్యాదుదారుని సంప్రదించి, ఆ సమస్యను స్వయంగా ఫీల్డ్ విజిట్ చేసిన అనంతరం విజిట్ చేసిన ఫోటోను అప్లోడ్ చేస్తూ సర్వీస్ ను పూర్తి చేసినట్లు ఎండర్స్మెంటు ఫిర్యాదు దానికి ఇవ్వాలని ఆదేశించారు. సచివాలయాలలో అడ్మిన్ కార్యదర్శులు, ఇతర కార్యదర్శులు ఫీల్డ్ కు వెళ్లడం లేదని, సచివాలయంలో కూడా ఉండటం లేదని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఫీల్డ్ విజిట్ కి వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేసి వెళ్లాలని ఆదేశించారు. వార్డు కార్యదర్శులు అందరూ సచివాలయాల్లో తప్పనిసరిగా మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు విధుల నిర్వహణలో నిమగ్నమై ప్రజలకు సేవలు అందించాలని కమిషనర్ ఆదేశించారు. అడ్మిన్ కార్యదర్శులు పర్మిషన్ లేదా సెలవు పై వెళ్ళవలసి వస్తే జోనల్ కమిషనర్ కు తెలియపరచాలన్నారు. సచివాలయాల వారీగా రోజుకు ఒకటి లేదా రెండు ప్రజా వినతులు వస్తాయని ,వాటిని క్రమశిక్షణతో కార్యదర్శులు పనిచేస్తే అసలు వినతులే పెండింగ్ లో ఉండవని తెలిపారు. చాలావరకు ప్లానింగ్ కార్యదర్శులు సంబంధిత విధిలో నిర్వహించకుండా ఇతర చోట్ల పని చేస్తున్నారని అందువలన ప్లానింగ్ సమస్యల పనులకు ఇబ్బందులు వాటిల్లుతున్నాయని జోనల్ కమిషనర్లు కమిషనర్ దృష్టికి తీసుకురాగా అటువంటి వారి జాబితాను సమర్పించాలని కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పురమిత్ర యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని, ఈ పురమిత్ర యాప్ లో ప్రజలకు అందించవలసిన మునిసిపల్ కు సంబంధించిన సేవలు, చెల్లింపులు,ఫిర్యాదులు ఉంటాయని, తప్పనిసరిగా పురమిత్ర యాప్ ను డౌన్లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని, మున్సిపల్ సేవలు సౌకర్యానికి పురమిత్ర యాప్ ఒక పరిష్కార మార్గమని ప్రజలకు తెలియపరచాలని సచివాలయ కార్యదర్శులకు కమిషనర్ ఆదేశించారు.

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకిస్తూ సీపీఎం ఆందోళన



**అరకు, సిటిజన్ టైమ్స్, జూలై 23:**

అరకులోయ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ సీపీఎం అరకు వేలి మండలం, మాదల పంచాయతీ సిపిఎం నాయకులు జి చందు బుధవారం ఆందోళన చేపట్టారు మాదల గ్రామపంచాయతీ ,పాలమానువలస , చి ట్టంగోంది, మోడల్ కాలనీ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటరును వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పాలమానువలస నిరసన తెలియజేయడం జరిగింది.సిపిఎం పార్టీ పంచాయతీ నాయకులు జి చందు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ప్రతి ఇంటికి వినియోగించాలని ఒత్తిడి చేస్తూ ఆదేశాలు జారీ చేయడం తగ్గదన్నారు స్మార్ట్ మీటర్ల వల్ల గిరిజన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతున్న దృష్ట్యా సీపీఎం పార్టీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తుందని విలేకరులకు తెలిపారు.విద్యుత్ అన్నివేల సహకాలంలో అందుబాటులో ఉండేందుకుగాను ప్రస్తుత విద్యుత్ మీటర్లను కొనసాగించాల్సిన అవసరం ఉందన్ని ప్రభుత్వానికి హెచ్చరించారు గిరిజన విద్యుత్ లబ్ధిదారులకు డిమాండ్ పరిగణాలకు తీసుకోకుండా స్మార్ట్ మీటర్లను బిగించాలని ఒత్తిడి చేస్తే భవిష్యత్ లో ఉద్యమిస్తామని సీపీఎం మాదల నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి, గ్రామస్తులు జీ ఆనంద్,జి సింగ్రూ,పి హరి,పి కన్నయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగస్తులు వేరే చోట బదిలీ అవ్వడంతో సన్మాన కార్యక్రమం



**అరకు, సిటిజన్ టైమ్స్, జూలై 23:**

అల్లూరిసీతరామరాజు జిల్లా, అరకువేల్లి మండలం, మాదల పంచాయతీ సచివాలయం ఉద్యోగస్తులు (డిజిటల్ అసిస్టెంట్) వంతల. చిట్టిబాబు, (ఇంజనీరింగ్ అసిస్టెంట్ )కంత.గిరిబాబు, (వెల్ఫేర్ అసిస్టెంట్ )సుంకరి. రూతు,( హెల్త్ అసిస్టెంట్ ) రాజహంస, (వెటర్నరీ అసిస్టెంట్ )అరున్ 2019 లో తమ విధులో చేరినప్పటి నుంచి మాదల పంచాయతీ లో ఉన్న చుట్టూ ప్రక గ్రామాలలో ఉన్న ప్రజలుతో మమేకమై వాళ్ళ కుటుంబ మనుసులగా కలసి పోయి అనేక సేవలు ప్రజల వద్ద ఉండి ప్రజలకు అవసరమైనా సేవలను అందించారు. పంచాయతీ ఆఫీస్ లో ఎ పని అవసరమై చదువుకున్న వాళ్లు, చదువుకోని వాళ్ళు వెళ్ళిన ఎ సమస్య గురించి చెప్పుకోవలన ఆ ఉద్యోగస్తులు పలకరింపు కు భయపడకుండా సమస్యలు చెప్పి పరిష్కరించు కొనేవాళ్ళు. ఇప్పుడు ఉన్న సచివాలయ ఉద్యోగస్తులు బదిలీ కావడం తో కొత్తగా వచ్చే సచివాలయ ఉద్యోగస్తులు తో అంత చొరవ ఉంటాదో లేదో అని ప్రజల మనస్సులను గెలుచుకున్న సచివాలయ ఉద్యోగస్తులకు స్థానిక( సర్పంచ్ )వంతల. శ్రీనివాస్ రావు చేతులు మీద గా శాలువాలు కప్పి, వార్డ్ మెంబెర్స్, గ్రామస్తులు కలసి వీడ్కోలు తెలియపర్చటం జరిగింది.

# విద్యార్థులకు నోట్ బుక్స్ ఆటసామగ్రి పంపిణీ

– డాక్టర్ శశిప్రభ, సీఈవో, సిఫా ట్రస్ట్






**గోపాలపట్నం, సిటిజన్ టైమ్స్, జూలై 23**

మర్రిపాలెం విద్యార్థులకు నోట్ బుక్స్ ఆటసామగ్రి పంపిణీ చేసామని ట్రస్ట్ సీఈవో డాక్టర్ శసిప్రభ పేర్కొన్నారు. కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ మర్రిపాలెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చింతామణి నేతృత్వంలో సిఫా ట్రస్ట్, కే ఎన్ హెచ్ సంస్థ సహకారంతో విద్యార్థులకు ఆట సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవడానికి, ఆటలు ఆడడానికి, ప్రతి ఒక్కరు చురుకుగా ఉండటానికి అవసరమైన సామగ్రి అందజేయడం జరిగిందన్నారు. పెన్సిల్స్ రబ్బర్లు బట్టలు పెన్నలు, తడాట ఆడటానికి తాళ్లు, రింగులు, క్యారమ్స్ బోర్డులు, చెస్ బోర్డులు అందచేశారు. ప్రధానంగా ఇవి 24 మంది విద్యార్థులకు ఉపకరిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తా ...

## జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్...



**జగదాంబ, సిటిజన్ టైమ్స్, జూలై 23**

జర్నలిస్టుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ హామీ ఇచ్చారు. ఇటీవలే నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విశాఖ జిల్లా శాఖ యూనిట్ కార్యవర్గం కలెక్టర్ ను కలిశారు. కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో కార్యవర్గ సభ్యులు కలిశారు. విశాఖ యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.ఎం. కీర్తన్, జెవీకే అప్పలరాజు నేతృత్వంలో నూతన కార్యవర్గం సభ్యులు కలెక్టర్ ను కలిసి పరిచయం చేసుకున్నారు. తమ యూనియన్ తీసుకొచ్చే పాత్రికేయుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కలెక్టర్ ను అధ్యక్ష, కార్యదర్శులు కీర్తన్, అప్పలరాజులు కోరారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే రోజుల్లో తమ యూనియన్ సభ్యుల సంక్షేమానికి చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ కు కీర్తన్, అప్పలరాజులు వివరించారు. ముందుగా జాప్ విశాఖ యూనిట్ నూతన కార్యవర్గానికి కలెక్టర్ హరేందిర ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ కార్యవర్గానికి సూచించారు. అదేవిధంగా యూనియన్ నేతలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్యల పట్ల ఎంతో సానుకూలంగా స్పందించారు. తన పరిధి మేరకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

తన దృష్టికి జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యలను తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తానని చెప్పారు. ఇంకా మరికొన్ని సమస్యలు ఉంటే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు సహాయం అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ యూనిట్ గౌరవ సలహాదారు వడ్డాది ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు ధానేష్, సందీప్ , కోశాధికారి ఎస్. ఎన్. నాయుడు, కార్యదర్శులు పృద్విరాజు, సాయి కుమార్, వై రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి జి.రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాపర్తి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సంతోష్ కుమార్, శ్రీనివాస్, వెంకట్ సంతోష్ పట్నాయక్, మరియు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దబ్బంద టిడ్కో ఇళ్లకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం

## లబ్ధిదారులకు ఎమ్మెల్యే గంటా హామీ



**మధురవాడ, సిటిజన్ టైమ్స్ , జూలై 23:**

ఆనందపురం మండలం దబ్బంద గ్రామంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. బుధవారం ఎంవీపీ కాలనీలోని నివాసానికి వచ్చిన దబ్బంద టిడ్కో లబ్ధిదారులు అక్కడి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దబ్బంద టిడ్కో ఇళ్ల వద్ద తాగునీరు.. రవాణా.. తదితర సౌకర్యాలేవీ లేవని చెప్పారు. రాత్రి వేళల్లో ఇళ్లకు వెళ్లాలంటే ఆకతాయిల బెడద ఎక్కువగా ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. 2022 లో వైసీపీ ప్రభుత్వం బ్యాంకు రుణాలు ఇప్పించి.. 2024 వరకు ఎలాంటి వాయిదాలు చెల్లించాల్సిన అవసరం లేదని నమ్మబలికిందన్నారు. కానీ బ్యాంకులు అసలులో ఎంత జమయ్యిందో చెప్పకుండా కట్టిన డబ్బును వడ్డీ కింద తీసుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం హౌసింగ్ కాలనీలలో.. టిడ్కో ఇళ్ల వద్ద.. మౌలిక సదుపాయాలు కల్పించకుండా పేదల జీవితాలతో ఆడుకుందని గంటా శ్రీనివాసరావు విమర్శించారు. ఆనందపురం మండలం తంగుడుబిల్లిలో కూడా 690 ఎకరాల్లో 17 వేల హౌసింగ్ చేపట్టి, రోడ్లు, తాగునీరు, డ్రెయిన్లు, హాస్పటల్ వంటి కనీస మౌలిక వసతులు కల్పించకుండా వదిలేశారని అన్నారు. జీవీఎంసీ కమిషనర్, ఇతర అధికారులతో కలిసి వచ్చి.. దబ్బంద టిడ్కో లబ్ధిదారుల సమస్యలకు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. లబ్ధిదారుల తరపున శ్రీనివాస్, జయశ్రీ, ఈశ్వరరావు, నూకరత్నం, దివ్య, సీపీఐ నాయకులు కె.సత్యన్నారాయణ, వి.చంద్రశేఖర్, మన్మధరావు, నాగభూషణం, దేవుడమ్మ, కాసుబాబు, కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌ను కలిసిన గంటా

**సీతమ్మ దార, సిటిజన్ టైమ్స్,, జులై 23**

హరిహర వీరమల్లు సినిమా ప్రమోషన్ లో భాగంగా బుధవారం విశాఖ వచ్చిన ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయాల్లో బిజీ కారణంగా చాలా కాలం గ్యాప్ తర్వాత వస్తున్న సినిమా బ్లాక్ బస్టర్ హిట్ ను అందించాలని ఆకాంక్షిస్తూ.. పవన్ కళ్యాణ్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. కొత్త జోనర్ లో పవన్ కళ్యాణ్ నటించిన ఈ సినిమా విజువల్ వండర్ గా అభిమానులను ఉర్రూతలూగించడం ఖాయమని పేర్కొన్నారు.



# నిర్మాణాలతో పాటు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించండి

## ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్





**అల్లిపురం, సిటిజన్ టైమ్స్ , జూలై 23**

ఎన్టీఆర్ కాలనీల్లో చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలతో పాటు మౌలిక వసతుల కల్పనపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. 2026 మార్చి నాటికి అన్ని ఇళ్లూ పూర్తి కావాలని నిర్దేశించారు. రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పని చేయాలని, పురోగతి సాధించాలని సూచించారు. బుధవారం మధ్యాహ్నం హౌసింగ్, స్పెషల్ ఆఫీసర్లు, ఇతర అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన సమావేశంలో పలు అంశాలపై లేఅవుట్ వారీగా సమీక్షించారు. లక్ష్యాలపై దృష్టి సారించాలని, నాణ్యత విషయంలో రాజీ పడకుండా ఇళ్ల నిర్మాణాల పనులు చేయించాలని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో విఫలమైన అధికారులు, సిబ్బందికీ మూడు దఫాలు మెమోలు, షోకాజ్ నోటీసులు ఇవ్వాలని, అప్పటికీ పురోగతి లేకపోతే సస్పెండ్ కు రిఫర్ చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. ఎస్సీ, బీసీ వర్గాల వారికి రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయంపై మరింత అవగాహన కల్పించాలని, లబ్ధిదారులను ప్రోత్సహించి నిర్మాణాల్లో ఆశాజనక ఫలితాలు సాధించాలని చెప్పారు.

**ఇళ్లు కట్టకపోతే పట్టా రద్దు... మరొక పథకం వర్తించదు**

ప్రస్తుతం లబ్ధిపొందిన వారికి మరొక పథకంలో ఇళ్లు కానీ స్థలం కానీ రాదని కలెక్టర్ స్పష్టం చేశారు. మంజూరైన ప్రతి ఒక్కరి చేతా ఇళ్లు కట్టించి తీరాల్సిందేనని అధికారులను ఆదేశించారు. అప్పటికీ ఇళ్లు కట్టడానికి ఆసక్తి చూపకపోతే సంబంధిత లబ్ధిదారుల పట్టాను, ఇల్లును రద్దు చేస్తామని స్పష్టంగా విడమరిచి చెప్పాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే విద్యుత్, తాగునీరు, డ్రెయిన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. పాపాయి సంతపాలెం, విజయపాలెం లేఅవుట్లలో అప్రోచ్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. గుత్తేదార్లతో మాట్లాడి పనుల్లో జోరు పెంచాలని చెప్పారు. ఫేస్ అథెంటికేషన్, స్టేజ్ అప్డేషన్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఇళ్ల వివరాలను తెలుపుతూ నివేదిక సమర్పించాలని హౌసింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, ఈఈ శ్రీనివాసరావు, డీఈలు, ఏఈలు, లేఅవుట్ ఇన్చార్జి అధికారులు, ప్రత్యేక అధికారులు, వర్చ్యువల్ గా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏఐజి సంస్థలను ప్రోత్సహించాలి

**ఆంధ్రలో పెట్టుబడులకు సిద్ధమైన ఏఐజి సంస్థకు స్వాగతం**
**ఏ విధమైన ప్రాజెక్ట్ అయినా పెట్టుబడులకు ఏఐజి సిద్ధం**
**స్టార్టప్ కంపెనీ లను ప్రోత్సహించనున్న ఏఐజీ**
**యువత సద్వినియోగం చేసుకోవాలి**
**చైర్మన్ మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్ తో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**





**ఎంవీపీ కాలనీ, సిటిజన్ టైమ్స్, జూలై 23:**
అఫియా ఇన్వెస్ట్మెంట్ గ్రూప్ (ఎఐజి) దుబాయ్ కి చెందిన ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్ కు స్వాగతం పలుకుతున్నట్లు తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్, ఏపీ హెడ్ డాక్టర్ పప్పూర్ నికుంజ్ శాలువాతో సత్కరించారు. నోవటల్ హోటల్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో బి.వి.రామ్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో ప్రోత్సాహితులను ప్రోత్సహించేందుకు వందల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఏఐజి సిద్ధంగా ఉందన్నారు. కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇతర దేశాలకు పెట్టుబడులు ఆకర్షించేందుకు వెళు_న్నారని, ఆంధ్రప్రదేశ్ కు కోరుండి పెట్టుబడి పెట్టేందుకు వచ్చిందన్నారు. ప్రభుత్వం విదేశాలకు వెళ్లి పెట్టుబడిదారులను ఆహ్వానిస్తుందని, ఏఐజి సంస్థ నేరుగా ఆంధ్రప్రదేశ్కు వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలని కోరారు. బ్యాంకింగ్, డెవలప్మెంట్, రియల్ ఎస్టేట్ తో పాటు ఇతర రంగాల్లో కూడా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. స్టార్టప్ కంపెనీలలో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధంగా ఉందని, యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వస్తే రాష్ట్రంలో ఎఐజి సంస్థ అద్భుతాలు చేసి చూపిస్తాదని తెలుగు శక్తి ప్రభుత్వానికి మనవి చేశాను. ఈ సందర్భంగా ఎఐజి సంస్థ చైర్మన్ మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్లో మా కంపెనీ వందల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఏఐజి సిద్ధంగా ఉందన్నారు. హెల్త్ కేర్, ఇండస్ట్రియల్, ఎంటర్టైన్మెంట్, స్పోర్ట్స్ రంగంలో పెట్టుబడులు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ డాక్టర్ ఖాజా అజాముద్దీన్, సోహెల్ ఖాన్, మొహమ్మద్ ఆలం, పి.మాధురి, వి వంశీ బాబు, ఔత్సాహికులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో బంద్ ప్రశాంతం!




**సిటిజన్ టైమ్స్ రంగారెడ్డి జిల్లా జూలై 24**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమిం చాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లాచేవెళ్ల మండలంలోని అంతారం, ఆలూర్, తంగడిపల్లి, మడికట్టు గ్రామాలలో మరియు చేవెళ్ల మండల కేంద్రంలో , ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బంద్ నిర్వహించినట్లు వామపక్ష, పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘాల నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, న్యాలట అశోక్, పాండు, అన్నారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు చేవెళ్ల డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకు వస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రం లో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణ మే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు, నాయకులు, న్యాలట అశోక్, పాండు, పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, జూలై 23**
జీవీఎంసీ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు కార్యాలయ పనివేళల సమయానికి తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ప్రజా ఆరోగ్య విభాగాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ అన్ని విభాగాలలో పనివేళల్లో నిర్ణీత సమయానికే అధికారులు, ఉద్యోగులందరూ విధుల్లో ఉండాలని ఆదేశించారు. తదుపరి జీవీఎంసీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పి.డి.వి. ప్రసాదరావు చాంబర్ లో బర్త్ అండ్ డెత్ వివరాలను, నమోదు ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు .నగరంలో జీవీఎంసీలో ఎన్ని హాస్పిటల్స్ నమోదు కలిగి ఉన్నాయని ఆరా తీయగా 238 హాస్పిటల్ రిజిస్ట్రేషన్ అయ్యాయని స్టాటిస్టికల్ ఆఫీసర్ తెలియజేశారు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు ప్రస్తుతం ఎన్ని పెండింగ్లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు సంబంధిత అర్జీల మేరకు వెను వెంటనే జారీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగరంలో జీవీఎంసీలో రిజిస్ట్రేషన్ అవ్వని బర్త్ అండ్ డెత్ నమోదులు జరిగే క్లినిక్ లు, ఆసుపత్రులు ఏమైనా ఉంటే సి ఆర్ ఎస్ పోర్టల్ ద్వారా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియలో నమోదు చేసే సంబంధిత అధికారులు, ఉద్యోగులు నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత సమయంలో దరఖాస్తు దారులకు జారీ చేసేలా ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్ .వి. నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు.

# ఆటో కార్మికుల సమాధుల మీద ఆర్టీసీ సంబరాలు: మంద రవికుమార్!



**సిటిజన్ టైమ్స్ కామారెడ్డి జిల్లా:జూలై 24**
ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని,సంవత్సరానికి 12 వేల రూపాయలు జీవనభృతి కల్పిస్తామని, చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆటో డ్రైవర్లను నిండా ముంచిందని, ఆటో యూనియన్ రాష్ట్ర జేఏసీ నాయకులు మంద రవికుమార్,ఆరోపించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ ఫ్రీ కల్పించడంతో ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోయి, పూట గడవక ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 87 మంది ఆటో డ్రైవర్ ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆయన వ్యాఖ్యానించారు. ఆటో డ్రైవర్ల సమాధుల మీద ఆర్టీసీ యజమాన్యా లు సంబరాలు చేసుకుంటు న్నారని, ఆయన విమర్శించారు. బుధవారం కామారెడ్డి,లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మంద రవికుమార్, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవే ర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు బుగుడాల సాయిలు, ఉమార్ ఖాన్, ఆల్తాఫా తదితరులు పాల్గొన్నారు

# యాజమాన్య వైఖరి మార్చుకోవాలి






**గాజువాక, సిటిజన్ టైమ్స్, జూలై 23:**
స్టీల్ యాజమాన్యం ఏకపక్షంగా కార్మికులను విభాగాలు మార్చడం, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను ఉపసంహరించుకుంటూ తదితర అంశాలపై యాజమాన్య వైఖరిని తక్షణం మార్చుకోవాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రధాన పరిపాలన భవనం ఎదుట పై అంశాలపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జె అయోధ్య రామ్ మాట్లాడుతూ ప్రస్తుత యాజమాన్యం ఒప్పందాలను కార్మిక హక్కులను కాలరాస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులను విభాగాలు మార్చాలంటే వారితో చర్చించాలి అనే కనీస అవగాహన లేకుండా రాత్రికి రాత్రే వారి విభాగాలను మార్చడం యాజమాన్య ఏకపక్ష నిర్ణయానికి నిదర్శనమని ఆయన వివరించారు. గడచిన మూడు మాసాలుగా సుమారు 200 కోట్ల రూపాయలు లాభాలు వచ్చినా కార్మికులకు చెల్లించాల్సిన జీతాలు చెల్లించకుండా మేనమాషాలు లెక్కబెడుతున్నారని ఆయన అన్నారు. హెచ్ఆర్ఏ చెల్లింపు, కరెంటు చార్జీలు తగ్గించడం వంటి చర్యలపై నేటికీ దృష్టి సారించని యాజమాన్యం వైఖరిని తక్షణం మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ నేటికీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు పై వ్యూహాత్మక అమ్మకాన్ని ఆపై ప్రకటన చేయలేదని ఆయన అన్నారు. ప్లాంట్ లో ఒక్కొక్క విభాగాన్ని ప్రైవేట్ వారికి అప్పగించేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. దీనికి గుర్తింపు యూనియన్ సహకరిస్తోందని దీనితో కార్మిక ప్రయోజనాలు, కర్మగార రక్షణ ప్రశ్నార్ధకముగా అవుతాయని ఆయన వివరించారు. కనుక ఈ చర్యలను తక్షణం ఆపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు టి వి కె రాజు, బి తౌడన్న, కె గంగాధర్, పుల్లారావు తదితరులతోపాటు అధిక సంఖ్యలో వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు కార్మికులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్లతో జీవీఎంసీ వార్డుల్లో అభివృద్ధి

## భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమిలి, సిటిజన్ టైమ్స్,జులై 23**
నియోజకవర్గంలోని జీవీఎంసీ వార్డుల్లో రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. జీవీఎంసీ 2వ వార్డు విడదాసరి పేటలో రూ.47.15 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014- 19 మధ్యలో రికార్డు స్థాయిలో రూ.4,700 కోట్లతో భీమిలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని పేర్కొన్నారు. అట్టడుగు స్థానానికి దిగజారిన ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ వన్ గా నిలబెట్టాలనే లక్ష్యంతో చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రానికి రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చారని వివరించారు. అనంతరం విడదాసరిపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలంలో



ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేశామని చెబుతూ.. కరపత్రాలను పంపిణీ చేశారు. పెన్షన్.. తల్లికి వందనం.. ఉచిత గ్యాస్ సిలిండర్.. తదితర పథకాలు అందుతున్నాయా లేదా అనేది ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆరా తీశారు. అర్హులైన వారందరికీ పథకాలు అందేట్టు చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, జెడ్.పి.టి.సి. గాడు వెంకటప్పడు, భీమిలి మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎన్.రాజు, గాడు అప్పలనాయుడు, తమ్మిన సూరిబాబు, దండి వెంకటేష్, కొప్పల రమేష్, గొలగాని నరేంద్ర కుమార్, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి, మార్కెట్లో అధికారుల సోదాలు!

**సిటిజన్ టైమ్స్ హైదరాబాద్ జూలై 24**
సికింద్రాబాద్ లోని బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ ను రైతు కమిషన్, బృందం కస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఉదయం 6 గంటలకే బోయిన్ పల్లి మార్కెట్ కు కమిషన్ బృందం చేరుకొని దాదాపు గంటన్నర వరకు మార్కెట్ లో పర్యటించి అక్కడి సమస్యలు, తెలుసుకోవడంతోపాటు.. అధికారుల నిర్లక్ష్యాన్ని గుర్తించారు. వివిధ రాష్ట్రాల నుండి బోయిన్ పల్లి మార్కెట్ కు వచ్చిన రైతులు, వ్యాపారు లతో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, భవానీ రెడ్డి మాట్లాడారు. గత నాలుగు రోజులుగా మార్కెట్ సెక్రెటరీ అందుబాటులో లేకపోవడంతో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అతడిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. బోయిన్ పల్లి మార్కెట్ లో రైతుల నుండి కొనుగోళ్లు, అమ్మకాల పై ఆరా తీశారు. అధికారుల చాంబర్లు, రసీదులు, అటెండెన్స్ రిజిస్టర్, రికార్డులను చెక్ చేశారు. బోయిన్ పల్లి మార్కెట్ లో అమ్మకాలు కొనుగోళ్లకు సంబందించిన డేటాను సేకరించారు. అదే విధంగా కూరగాలయ వ్యర్థాలు ద్వారా బయో గ్యాస్ ప్లాంట్ ను పరిశీలించాడు. ప్లాంట్ పనిచేయడం లేదని



తెలుసుకొని మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. బోయిన్ పల్లి మార్కెట్ కు పక్క రాష్ట్రల కూరగాయా లు వస్తున్నాయి చెన్నై, నెల్లూరు, యుపి, ఎంపి, మహారాష్ట్రాల నుంచి వస్తు న్నట్లు తెలుసుకున్నారు. బోయిన్ పల్లి మార్కెట్ ను పరిశీలించిన బృందంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, భవానీ రెడ్డి, కమిషన్ అధికారులు హరి వెంకట ప్రసాద్, మహేష్ తదితరులు వున్నారు.

# గ్రంథాలయ చైర్మన్‌కు ఘన సన్మానం!



**సిటిజన్ టైమ్స్ మంథని:జూలై 24**
భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కోట రాజబాబును బుధవారం మంథని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటి కార్ కిషన్ జి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వంగల తిరు మల్లేష్, భీముని లింగయ్య కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శీథిలమైన రోడ్లు.. పట్టింపులేని అధికారులు



**జగదేవపూర్ జూలై 23 సిటిజన్ టైమ్స్**
మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా మారాయి.కొన్నేళ్ల క్రితం మట్టి రోడ్డు స్థానంలో నిర్మించిన బీటీ రోడ్డు నాసిరకం పనులతో శిథిలమై గుంతలుగా మారాయి.మండలంలో 29 గ్రామాలు ఉన్న సరైన రోడ్లు లేవు.చాట్లపల్లి నుంచి సాల్వపూర్ వెళ్లే రోడ్డు ధ్వంసం కాగా,వట్టిపల్లి నుంచి మాందాపూర్ వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారింది.అధికారులు స్పందించి రోడ్లు బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నానో ఎరువులతో మెరుగైన దిగుబడి!

**సిటిజన్ టైమ్స్ మంథని:జూలై 24**
నానో ఎరువుల వినియోగంతో మెరుగైన దిగుబడి సాధించవచ్చునని పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి, శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ మేనేజర్ బాలాజీ, సిద్దిపేట జిల్లా సేల్స్ మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఏడిఏ అంజనీ వ్యవసాయ శాఖ మండల అధికారులు అన్నారు. పెద్దపల్లి జిల్లామంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలోని వ్యవసాయ కార్యాలయం లో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యం లో నానో యూరియా, డీఏపీ వినియోగంపై బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నట్లు తెలి పారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొదటి సారిగా యూరి యాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత దేశానికి గర్వకారణం అన్నారు. ఒక్క యూరియా బస్తా బదులు ఒక లీటర్ నానో యూరియా స్ప్రే చేసుకోవడం వల్ల రైతులకు ఖర్చు కూడా తగ్గుతుందని వారు అన్నారు.



## ప్రజా కంటకుడిపై వీరమల్లు

# వీరోచిత పోరాటం అబ్బురపరుస్తుంది

ఎన్నో ఆటంకాలును ఎదుర్కొని ప్రేక్షకుల ముందుకు వస్తున్న గొప్ప చిత్రం ఇది

చరిత్రలోని అసలు నిజాలను కల్పిత పాత్ర ద్వారా నేటి తరానికి చెప్పే ఆలోచన చేశాం

శ్రీ కీరవాణి గారి అద్భుత సంగీతం చిత్రానికి మరింత బలం ఇచ్చింది

ఉత్తరాంధ్ర నేల నాకు నటన నేర్పి... అన్నం పెట్టిన కర్మభూమి

హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాలి అనే రోజులను చిత్రంలో చూపించాం

చివరి 18 నిమిషాల యాక్షన్ సన్నివేశాలు స్వయంగా నేనే దర్శకత్వం వహించా

నేను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ ఈ చిత్రానికి చక్కగా ఉపయోగపడ్డాయి

హరిహర వీరమల్లు తప్పనిసరిగా గొప్ప చిత్రంగా విజయవంతం అవుతుంది

విశాఖలో జరిగిన హరిహర వీరమల్లు చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ - 2 లో మాట్లాడిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు













**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్**

ధర్మం దారి తప్పిన ప్రతిసారి దాన్ని పరిరక్షించడానికి ఒక శక్తిపుడుతుంది. హిందువుగా జీవించాలి అంటే జిజియా పన్ను కట్టాలనే కంటక పాలకుడి నుంచి అత్యంత విలువైన కోహినూర్ వజ్రాన్ని సాధించడానికి పోరాడే యోధుడి కథగా హరిహర వీరమల్లు చిత్రం నిలిచిపోతుంది. చరిత్రలో కీలకమైన విషయాలు భవిష్యత్తు తరాలకు బలంగా చెప్పాలని భావించి ఈ చిత్ర నిర్మాణాన్ని మొదలుపెట్టాం. దాన్ని అత్యంత కఠినమైన పరిస్థితిలో పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు సగర్వంగా తీసుకురావడం ఆనందంగా ఉందని ఉప ముఖ్యమంత్రివర్యులు, హరిహర వీరమల్లు చిత్రకథ నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పారు. వరుస పజయాలతో ఉన్న సమయంలో ఒక్క విజయం ఇవ్వమని దేవుడి ని ప్రార్థించానని, ఇప్పుడు కూడా తాను నమ్మే సరస్వతి దేవి... హరిహర వీరమల్లు చిత్రాన్ని కచ్చితంగా విజయవంతం చేస్తుందని నమ్ముతున్నట్లు పేర్కొన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు కథానాయకుడుగా నటించిన హరిహర వీరమల్లు చిత్రం ప్రీ రిలీజ్ - 2 ఈవెంట్ విశాఖపట్నంలో బుధవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "విశాఖపట్నంతో నాకు విడదీయరాని బంధం ఉంది. నటనలో ఓనమాలు నేర్పింది ఈ ప్రాంతం. శ్రీ సత్యానంద్ గారి దగ్గరకు వచ్చే వరకు నాకు నటన అంటే ఏంటో తెలియదు. పది మంది మధ్యా మాట్లాడాలన్నా... స్వేచ్ఛగా భావాలు వ్యక్తపరచాలన్నా ఎంతో ఇబ్బంది పడేవాడిని. మనసులో చాలా ఆలోచనలు ఉండేవి కానీ గొంతు దాటి మాట బయటకు వచ్చేది కాదు. మా అన్నయ్య శ్రీ చిరంజీవి గారు నువ్వు ఏం కావాలనుకుంటున్నావు అని అడిగినప్పుడు... నాకు పెద్దగా కోరికలు ఉండేవి కాదు. అన్యాయం జరిగితే ప్రశ్నించడం, కష్టాల్లో ఉన్నవాడికి సాయం చేయాలని మాత్రమే ఉండేది. ఈ రెండు లక్షణాలు తప్ప సినిమాల్లోకి వచ్చి పెద్ద స్టార్ అయిపోవాలని, డబ్బులు సంపాదించాలని ఏనాడు లేదు.

**జీవిత పాఠాలు నేర్పించారు..:** యాక్టింగ్ ప్రారంభించిన తొలినాళ్లలో సత్యానంద్ గారిని ఎంతో ఇబ్బందిపెట్టేవాడిని. ఆయన ఎంతో కష్టపడి నటనలో మేళకువలు నేర్పుతుంటే ధ్యాస కుదిరేది కాదు. లఈ రోజు కాదు రేపు... రేపు కాదు ఎల్లుండి అని దాటవేసేవాడిని. చెన్నైలో పని జరగడం లేదని గమనించిన ఆయన అన్నయ్య శ్రీ చిరంజీవి గారికి చెప్పి నన్ను విశాఖ తీసుకొచ్చి ఇక్కడ ట్రైనింగ్ ఇవ్వడం మొదలుపెట్టారు. సరస్వతి నమస్తుభ్యం శ్లోకంతో నటన మొదలుపెట్టిన నేను... రెండు నెలల్లోనే గంటన్నర స్టేజ్ ప్రదర్శన స్థాయికి తీసుకెళ్లారు. ఆయన దగ్గర నేను నటన కాదు ధైర్యం నేర్చుకున్నాను. అభిప్రాయాలను బాహాటంగా చెప్పడం నేర్చుకున్నాను. ఆయన నాకు నేర్పింది యాక్టింగ్ కాదు జీవిత పాఠాలు. శ్రీ సత్యానంద్ గారి దగ్గర ట్రైనింగ్ పూర్తయిన తర్వాత మా అన్నయ్య చిరంజీవి గారికి ఒకటే చెప్పాను. నేను సినిమాల్లో నటించకపోయినా ఫర్వాలేదు. నాకు జీవితంలో బతికే శక్తిని ఈ ట్రైనింగ్ ద్వారా దక్కింది అని చెప్పాను. ఆయన దగ్గర తీసుకున్న ట్రైనింగ్ వల్లే సినిమా మేకింగ్ పట్ల అవగాహన పెరిగింది. నన్ను మా అన్న, వదినలు ఎంత నమ్మారో... గురువుగారైన శ్రీ సత్యానంద్ గారు అంతే నమ్మారు. అందుకే ఆయనకు పాదాభివందనాలు చేశాను. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో గెలిచిన తరువాత నా శిరసు తీసుకెళ్లి అన్న,వదినల పాదాల వద్ద పెట్టాను. వాళ్లు నాకు కనిపించే దేవుళ్లు.

**నేను పవనం... వాళ్లు బావిలో కప్పలు**

పవన్ కళ్యాణ్ ఏ ఊరు వెళ్తే ఆ ఊరు నాదే అని చెబుతాడని విమర్శిస్తుంటారు. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగి కావడం వల్ల రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో మేము ఉండాల్సి వచ్చింది. అందుకే అన్ని ఊర్ల పేర్లు చెబుతాను. నా పేరు పవనం... తిరుగుతూ ఉంటాను. మనల్ని విమర్శించే వాళ్లు కూపస్థ మండూకాలు.. అంటే బావిలో కప్పలు. బావిలో ఒక గీరి గీసుకొని కూర్చొనే కప్పలకు ఏమీ తెలుస్తుంది పవనం తాలూకా శక్తి? వాటికి ఎంత చెప్పినా అర్థం చేసుకోలేవు.



**హోటల్లో నన్ను బంధిస్తే... తెల్లవార్లూ ప్రజలు హోటల్ ముందు నిలబడ్డారు**

ఉత్తరాంధ్ర ఆటపాట్లే కాదు... ఇక్కడ జరిగిన ఎన్నో సంఘటనలు నాకు గుండెల్లో గుర్తుండి పోయాయి. రెండేళ్ల క్రితం జనవాణి కార్యక్రమం కోసం విశాఖకు వస్తే ఎన్నో ఆంక్షలు విధించారు. కారు నుంచి బయటకు రాకుండా చేశారు. హోటల్ ఉంటే రాత్రంతా భయభ్రాంతులకు గురి చేశారు. బూటు కాళ్లతో డోర్లను తన్నుతూ రెచ్చిపోయారు. నన్ను బలవంతంగా నిర్బంధిస్తే మొత్తం విశాఖ ప్రజానీకం తరలివచ్చి నోవోటెల్ ముందు కూర్చుంది. అంత బలమైన జ్ఞాపకాలు ఇచ్చింది విశాఖపట్నం. అందుకే ఈ ఫంక్షన్ ఇక్కడ పెట్టాలని నిర్ణయించాను.

**మన సినిమా టికెట్ రూ.10 చేశారు..:** గత ప్రభుత్వ హయాంలో అందరి హీరోల సినిమాలకు ఒకలా టికెట్ల రేట్లు పెంచిన ప్రభుత్వం... పవన్ కళ్యాణ్ సినిమాకు మాత్రం టికెట్ల రేటును రూ. 10కు తగ్గించేది. అలాంటి పరిస్థితుల్లో కూడా బీమ్లా నాయక్ వంటి సినిమాను అభిమానులు విజయవంతం చేశారు. కూటమి ప్రభుత్వంలో సినిమాటోగ్రఫీ శాఖ జనసేన వద్దే ఉన్నా... టికెట్ల రేట్లు పెంపు విషయంలో నాకు సంబంధం లేదు.. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి అనుమతి తీసుకోవాలని నిర్మాతకు చెప్పాను. ఆయన కూడా అందరి హీరోలకు ఇచ్చినట్లు మా సినిమాకు కూడా రేట్లు పెంపునకు సహకరించారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు శ్రీ నారా లోకేష్ గారు... పవనన్న సినిమా మంచి విజయం సాధించాలని ట్విట్ చేశారు. ఆయనకు మనస్ఫూర్తిగా నా ధన్యవాదాలు. సినిమా పరిశ్రమకు వచ్చి దాదాపు 30 ఏళ్లు అయ్యింది. ఏ రోజూ ఎవరినీ ఏదీ అడిగిన పాపాన పోలేదు. నాకు ఇవ్వడం తెలుసు కానీ అడగడం తెలియదు. మారుమూల గిరిజన గ్రామాలకు డోలీ మోతలు లేకుండా రోడ్లు వేయడం తెలుసు తప్ప నా కోసం ఇది చేయండి అని అడగడం తెలియదు. నేను అడగకపోయినా నా అభిమానులకు నాకు ఇస్తారని తెలుసు.

**మా కష్టానికి తగ్గ ఫలం భగవంతుడు ఇవ్వాలి**


మూల కథతో పాటు హరిహర వీరమల్లులో బలమైన భాగానికి శ్రీ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. వ్యక్తిగత కారణాలతో ప్రాజెక్టు నుంచి మధ్యలో పక్కకి వెళ్లిపోయినప్పటికీ ఈ ప్రాజెక్టు ముందుకు వెళ్లాలని బలంగా కోరుకున్న మంచి దర్శకులు ఆయన. శ్రీ క్రిష్ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. శ్రీ క్రిష్ గారి తర్వాత ప్రాజెక్టును శ్రీ ఎ.ఎం.రత్నం గారి కుమారుడు శ్రీ జ్యోతి కృష్ణ భుజాన వేసుకున్నారు. లండన్ ఫిల్మ్ స్కూల్లో చదువుకున్న ఆయన ఒరిజినల్ స్క్రీన్ ప్లేలో మార్పులు, చేర్పులు చేసి 2.34 గంటలు నిడివితో ఈ చిత్రాన్ని మీ ముందుకు తీసుకురాబోతున్నారు. సినిమా రికార్డుల గురించి నేను ఎప్పుడూ చెప్పను. సరస్వతీ దేవిని ప్రార్థిస్తాను. శ్రీ కృష్ణుడు చెప్పిన.. కర్మ చెయ్యి, ఫలితం భగవంతుడికి వదిలేయ్ అన్న సిద్ధాంతాన్ని అనుసరిస్తాను. మేము పడిన కష్టానికి ఆ భగవంతుడు సత్ఫలితాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను.


వీరమల్లు మీద అందరికంటే ఎక్కువ నమ్మకం పెట్టుకున్న వ్యక్తి... శ్రీ కీరవాణి గారు


నాకు సినిమా ఒక ప్యాషన్. ఒక నియంతృత్వ పోకడ కలిగిన ప్రభుత్వాన్ని ఎదుర్కొగలిగానంటే ఆ శక్తి, సంపద సినిమా, అభిమానులు ఇచ్చిందే. సినిమాకి కులం, మతం, ప్రాంతం, లింగ బేధాలు ఉండవు. హీరోయిన్ నిధి అగర్వాల్ ఉత్తర భారతదేశం నుంచి వచ్చారు. మేము ఇక్కడ నుంచి వచ్చాము. ఎవరు ఎక్కడి నుంచి వచ్చినా అంతా ప్రేక్షకులకు ఆనందం కలిగించాలనే చూస్తాం. నాకు ఈ చిత్రం సరిగా వస్తుందా? రాదా? అన్న సందేహం ఉండేది. నేనే సందేహించిన ప్రతిసారీ ఒక చిన్న ట్రైలర్ రిలీజ్ చేసే వారు. ఆ ట్రైలర్ లో మ్యూజిక్ తో ఎప్పటికప్పుడు మా ఆశలకు జీవం పోసేవారు. హరిహర వీరమల్లు మీద మా అందరికంటే ఎక్కువ నమ్మకం పెట్టుకున్న వ్యక్తి ఆస్కార్ అవార్డు గ్రహీత శ్రీ ఎం.ఎం. కీరవాణి గారు. శ్రీ కీరవాణి గారు లేకపోతే హరిహర వీరమల్లు సినిమా లేదు. మేము ఎంత బాగా నటించినా ఆ ఎమోషన్స్ ముందుకు తీసుకువెళ్లే సంగీతం లేకపోతే సన్నివేశాల్లో జీవం ఉండదు. నాటు నాటు అని ఒక పాట కొడితే దానికి ఆస్కార్ వస్తుందంటే నమ్ముతామా? శ్రీ కీరవాణి గారు సాధించిన ఘనతకు భారతీయులుగా మనమంతా గర్వించాలి.


**ధర్మం జోలికి వస్తే తాటతీస్తామని చూపిస్తాం..:** ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. మాటలు ఉండవు అంతా యాక్షనే. ధర్మం జోలికి వస్తే తాట తీసేస్తాం అని చూపిస్తాం. వీరమల్లు రెండు భాగాలు అయ్యింది. మొదటి భాగం ఎలా ముగించాలి అన్న ఆలోచన వచ్చినప్పుడు చరిత్ర మనందరికీ తెలిసేలా ముగించాలి అనుకున్నాం. సినిమా అంటే థియెటర్ కి వచ్చిన ప్రతి ప్రేక్షకుడిని ఆనందింప చేయాలి. నేను మాత్రం ఎంటర్ టైన్మెంట్ తోపాటు ఎడ్యుకేట్ చేయాలని కోరుకుంటా. మన కృష్ణా నది తీరాన కొల్లూరులో దొరికిన కోహినూర్ వజ్రం గోల్కొండ నవాబ్ చేతికి వెళ్తే, అక్కడి నుంచి మొఘలులకు చేరి, ఇప్పుడు లండన్ మ్యూజియంలో ఉంది. స్టోరీలో కోహినూర్ ని దొంగిలించడం అనే ఆలోచన నాకు నచ్చింది. ప్రజా కంటకుడైన పాలకుడు ఔరంగజేబు కూర్చున్న నెమలి సింహాసనంపై ఉన్న కోహినూర్ వజ్రం దొంగిలించి వెనక్కి తీసుకురావాలి అన్న కులీ కుతుబ్షా ఆదేశంతో హరిహర వీరమల్లు అనే కల్పిత పాత్ర ప్రారంభం అవుతుంది. కథ కొల్లూరు నుంచి గొల్కొండ, ఢిల్లీ వరకు పోతుంది. మొదటి భాగం ఎర్రకోట వద్ద ఆగుతుంది. వీరమల్లు ఔరంగజేబు కలుసుకున్నారా? తదుపరి ఏం జరుగుతుంది అనేది రెండో భాగం.

**అన్ని ధర్మాలను ఐక్యం చేసేదే సనాతన ధర్మం..:** సనాతన ధర్మం ఏ మతానికి వ్యతిరేకం కాదు. సనాతన ధర్మం క్రిస్టియానిటీకి వ్యతిరేకం కాదు. ఇస్లాంకి వ్యతిరేకం కాదు. అన్ని ధర్మాలను ఐక్యం చేసేదే సనాతన ధర్మం. ఔరంగజేబు లాంటి వాళ్ళ పాలనలో హిందువుగా జీవించాలంటే జిజియా పన్ను చెల్లించాలి. నేను ఏ పాలకుడికీ వ్యతిరేకం కాదు. తప్పులు జరిగినప్పుడు దాన్ని తెలియజేయాలి. చాళుక్యులు, పాండ్య రాజులు. విజయనగర రాజుల గురించి మనకు పెద్దగా తెలియదు. మన చరిత్ర పుస్తకాలు మొఘలుల గురించి ఘనంగా చెప్పాయి. మిగిలిన రాజుల గురించి తక్కువ చెబుతాయి. కోహినూర్ తెచ్చే ప్రక్రియలో హీరో జిజియా పన్ను కట్టాల్సి వస్తుంది. ఆ పన్ను కట్టే సమయంలో యాక్షన్ ఎపిసోడ్ ఉంటుంది. యుద్ధంలో పాల్గొనాలని లేకపోయినా ఎందుకు యుద్ధం చేయాల్సి వచ్చింది? కోహినూర్ వజ్రాన్ని కనుగునే క్రమంలో ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? అనేది మొదటి భాగం. బలమైన మనసుతో పాటు శరీరం ఉండాలని నేను నమ్ముతాను. అందుకే రెగ్యులర్ గా మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేసేవాడిని. ఆ అనుభవంతో చివరి సన్నివేశాలు 18 నిమిషాలు నేనే దర్శకత్వం వహించాను. యాక్షన్ ఎపిసోడ్స్ మొత్తం రియలస్టిక్ గా చేశాం. దానికి శ్రీ కీరవాణి గారు అందించిన మ్యూజిక్ రోమాలు నిక్క బొడిచేలా చేస్తాయి. గతంలో మా అభిమానుల కోసం ఒక మంచి హిట్ ఇవ్వమని గబ్బర్ సింగ్ సమయంలో భగవంతుడిని కోరుకున్నా. నేను నటనలో ఓనమాలు దిద్దుకున్న నేల విశాఖ నుంచి అభిమానులంతా ఆనందించే విజయాన్ని ఇవ్వమని ఆ సరస్వతీ దేవిని కోరుకుంటున్నాను" అన్నారు.









# గుంటూరు నగరంలోని ట్రాఫిక్ పరిస్థితిని సమీక్షించేందుకు ద్విచక్ర వాహనంపై ఎస్పీ సతీష్ కుమార్





**గుంటూరు, సిటిజన్ టైమ్స్,జులై 23**

వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు. రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మోహరింపు. వాహన రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పలు ట్రాఫిక్ డైవర్షన్లు అమలుచేస్తూ, వాటిపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు సూచికలు, సూచన బోర్డులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక. ఎస్పీ పర్యటనలో సందర్శించిన ప్రధాన ప్రాంతాలు . కంకర గుంట అండర్ పాస్ బ్రాడిపేట లక్ష్మీపురం . లాడ్జ్ సెంటర్ శంకర్ విలాస్ సెంటర్అరండల్ పేట మూడు వంతెనలు . కొత్తపేట నాజ్ సెంటర్ . ఉమెన్ కాలేజ్ సెంటర్. చేపట్టిన ముఖ్య చర్యలు . వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో (డొంక రోడ్డు మూడు వంతెనలు, కంకరగుంట అండర్ పాస్) నీటిని తొలగించేందుకు మోటార్ల ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ తో సమన్వయం. రద్దీ సమయాల్లో అత్యధిక సిబ్బంది మోహరింపు. హెవీ వాహనాల మళ్లింపులు. అమరావతి వైపు నుండి వచ్చే హెవీ వాహనాలను . లాడ్జి సెంటర్ లక్ష్మీపురం . కంకరగుంట ఫ్లైఓవర్ మార్గంగా అనుమతి. కొన్ని వాహనాలు లాడ్జి సెంటర్ శ్రీనగర్ మూడు వంతెనల బ్రిడ్జి మార్గంగా అనుమతి. కొన్ని హెవీ వాహనాలను చిల్లీస్ సెంటర్ ఇన్నర్ రింగ్ రోడ్డు నుండి మణిపురం బ్రిడ్జి మీదుగా నగరంలోని అనుమతి. ట్రాఫిక్ డైవర్షన్ మార్గాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు సూచిక బోర్డులు, చిత్ర పటాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. వాహనదారులకు విజ్ఞప్తి ట్రాఫిక్ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించండి. వారికి సహకరించి నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడండి. మీరు ఇచ్చే సహకారం నగర ట్రాఫిక్ నిర్వహణను మరింత ప్రభావవంతంగా మార్చుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఈస్ట్ డిఎస్పి అజీజ్ , వెస్ట్ డిఎస్పీ అరవింద్ , ఎస్బి సీఐ అలహరి శ్రీనివాస్ , ఈస్ట్ మరియు వెస్ట్ ట్రాఫిక్ సీఐలు అశోక్ , సింగయ్య లు, అరండల్ పేట సీఐ ఆరోగ్య రాజు , ఇతర ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





**నరసరావుపేట, సిటిజన్ టైమ్స్,జులై 23**

నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బుధవారం స్థానిక ఎన్జీవో కాలనీలో రూ.11 లక్షల జనరల్ ఫండ్‌తో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుందని, నరసరావుపేట మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ 2025లో స్టార్ 1 ర్యాంకు సాధించడం గర్వకారణమని తెలిపారు. తెలుగుదేశం, బీజేపీ, జనసేనల సమిష్టి కృషి వల్ల ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. నరసరావుపేట మున్సిపాలిటీని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ డిప్యూటీ ఇంజనీర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఆత్మరక్షణ. పవర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ.



**గుంటూరు, సిటిజన్ టైమ్స్,జులై 23**

సిమ్స్ కాలేజీ నందు విద్యార్థినులకు ఆత్మరక్షణ సెమినార్... గుంటూరు నందు గల ది పవర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మరియు చీఫ్ ఇన్స్ట్రక్టర్ మహ్మద్ సంధాని ఆధ్వర్యం లో సిమ్స్ కాలేజ్ నందు విద్యార్థినులకు ఆత్మరక్షణ మెళకువలను మరియు దాని అవసరాన్ని గురించిన సెమినార్ గురువారం సిమ్స్ కాలేజీ లో జరిగినది.ఈ కార్యక్రమంలో సిమ్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్,ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.

## కొత్తమాజేరుకు రాకపోకల పునరుద్ధరణకు అధికారుల చర్యలు

### కొండ రాళ్లు తెచ్చే ప్రయత్నంలో ఆర్ అండ్ బీ అధికారులు మరోవైపు విస్తృతంగా గుర్రపు డెక్క తొలగింపు చర్యలు





**మచిలీపట్నం, సిటిజన్ టైమ్స్,జులై 23**

చల్లపల్లి మండలం కొత్తమాజేరు గ్రామానికి రాకపోకల పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపట్టారు. గుండేరు మేజర్ డ్రైనేజీలో ఎగువ నుంచి కొట్టుకు వస్తున్న ముంపు నీరు మళ్ళింపు, గుర్రపుడెక్క తొలగింపు చర్యల నేపథ్యంలో ఒరవడికి వంతెన అప్రోచ్ రోడ్డు కింద ఊళ పడి భారీ గండి పడింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాలతో ఆర్.అండ్.బీ అధికారుల పర్యవేక్షణలో ఈరోజు సాయంత్రం మెటీరియల్ తెచ్చి గండి పూడ్చనున్నారు. కొండ రాళ్ల తరహా మెటీరియల్ తెచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. మరోవైపు డ్రైనేజీ శాఖ డీఈఈ జే.బాబూ నాయక్ ఆధ్వర్యంలో గుర్రపు డెక్క తొలగింపు పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గండి వద్ద పరిస్థితిని మండలి వెంకట్రామ్ పరిశీలించారు. సాధ్యమైనంత వేగంగా గండి పూడ్చేలా చర్యలు చేపట్టాలని ఆర్.అండ్.బీ అధికారులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించినట్లు తెలిపారు. జనసేన గ్రామ అధ్యక్షులు బండి నాగార్జున, టీడీపీ నాయకులు బొర్రా అగ్గిరాముడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి ధన్యవాదాలు

### ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల, సిటిజన్ టైమ్స్,జులై 23**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో చేతి పంపులు లేని నిరుపేదలకు చేతి పంపులు వేయుటకు మండల పరిషత్ నిధుల నుండి గ్రామానికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేసిన నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా చేతి పంపులు లేని నిరుపేదలను గుర్తించుట కొరకు తానే స్వయంగా ఇంటింటికి తిరిగి సర్వే చేసి అర్హులను గుర్తించటం జరుగుతుంది అని తెలియ జేశారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకోవటం, నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి సహాయం చేయటం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యత అని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తెలిపారు. తన సెగ్మెంట్ లో నిధులు మంజూరు చేసిన శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుతో పాటు ఎంపీపీ శ యారం ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు లకు కూడా ఎంపీటీసీ సభ్యులు తాండ్ర ధన్యవాదాలు తెలియ జేశారు. గ్రామంలో బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధిగా స్వయంగా తానే తిరుగుతూ అందరిని అప్యాయంగా పలకరిస్తూ అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టిన ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పలువురు ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తారు అని ప్రజలు అభినందిస్తూ కొనియాడటం విశేషం. ఇంటింటికి తిరిగి సర్వే చేసే కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తో కలిసి టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జి మునిపల్లె చిన్న, నాయకులు దొడ్డక షరీఫ్ యాదవ్, కార్తీక్, పులుగు సంజీవరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, రావినూతల అనిల్, అలీబాబు, పంచాయతీ వార్డు మేంబర్ బాపట్ల పద్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## అగ్ని బాధితునికి ఆర్థిక సాయం



**భట్టిప్రోలు, సిటిజన్ టైమ్స్,జులై 23**

ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయిన బాధితునికి గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సాయం అందించినట్లు మండల గౌడ అధ్యక్షులు అనగాని ఏడుకొండలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన లుక్కా సీతారామయ్య పూరిల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోవడం జరిగిందన్నారు. అతను పేదవాడవుటచే అతనికి గుంటూరు, జిల్లా గీత బందు సేవా ట్రస్ట్ అధ్యక్షులు వీరంకి.రంగారావు గౌడ సంఘ తరపున పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గీత బంధు సేవా ట్రస్ట్ సభ్యులు అనగాని ఏడుకొండలు భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాకా ఆనంద శేషు బాబు,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,ఎంపీటీసీ వాకా వెంకట నారాయణ రావు, బొర్రా సాంబయ్య,గ్రామ సర్పంచ్ బొజ్జ రవి,గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


## చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో స్వర్ణయుగం



**మచిలీపట్నం, సిటిజన్ టైమ్స్,జులై 23**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో స్వర్ణయుగం మొదలైందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్ అన్నారు. మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కనపర్తి శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్ లు గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ గడచిన అయిదేళ్లలో పోలవరం ప్రాజెక్టు ను వైసీపీ నిర్లక్ష్యం చేసిందని, చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. జగన్ నిర్వాకంతో రాష్ట్రం అప్పుల కుప్పగా మారినా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందిందని వివరిస్తూ గ్రామంలో ఒక్కో కుటుంబానికి అందిన లబ్ధిని గురించి ప్రజలకు వివరించి తక్షణం పరిష్కరించాల్సిన సమస్యలు, దీర్ఘ కాలంగా పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ప్రభుత్వ పథకాల గురించి స్పందన అడిగి తెలుసుకొని రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగుదేశం నేతలు కర్రా సుధాకర్, పర్చూరి దుర్గా ప్రసాద్,బండే శ్రీనివాసరావు,బండే రాఘవ, మండలి రామ్మోహన్ రావు,మేడికొండ విజయ్, బచ్చు హనుమాన్, దాసినేని శ్రీనివాసరావు, మెరుగు సోమిరెడ్డి, బచ్చు గోపాల్ కృష్ణా, జొన్నగూటి వెంకన్న, బచ్చు మురళీ, బచ్చు రంగనాథ్ , బచ్చు వేణుగోపాల్, తోట సురేష్, బచ్చు వెంకట కృష్ణారావు,దాసినేని సాంబయ్య ,కంచర్ల ఆనంద్, కమ్మిలి సుబ్రమణ్యం, గాలం శ్రీను,పిల్లి మల్లికార్జున రావు, జాన్ విల్సన్, బండే వెంకటేశ్వరరావు, కటికల బాలాజీ,కొల్లూరి ఇమ్మనియేలు,నాగిడి రాంబాబు,గోశాల బాల కోటేశ్వరరావు,కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, బొంతు రవి చంద్ర, మట్టా బాపూజీ, చెన్నగిరి అయ్యప్ప,చెన్ను గురుమూర్తి, షేక్ బాబావలి,చిరువోలు నరసింహారావు, బచ్చు వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ను ఢీ కొట్టిన ప్రైవేటు బస్సు






**నరసరావుపేట సిటిజన్ టైమ్స్,జులై 23**

నరసరావుపేట గడియారం స్తంభం దగ్గర బుధవారం తెల్లవారుజామున షిరిడీ నుండి గుంటూరు వైపు వెళ్తున్న ప్రైవేట్ బస్సు ప్రమాదానికి గురైంది. మారుతి సుధాశ్రీ ట్రావెల్స్‌కు చెందిన ఏపీ 39 టిఏ 8888 నంబర్ గల బస్సు, నరసరావుపేట పట్టణంలోని గడియారం స్థంభం సెంటర్ వద్ద, ఆగివున్న లారీని క్రాస్ చేయబోయే క్రమంలో డ్రైవర్ పొన్నగంటి నాగేశ్వరరావు (పొన్నూరు మండలం) నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణహాని జరగకపోవడం ఊపిరి పీల్చే విషయంగా మారింది. ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోయినా, బస్సు ముందు భాగంలో మాత్రం తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించి వాహనాలను క్లియర్ చేశారు. బస్సును రోడ్డుపక్కనకు తరలించి రాకపోకలకు ఆటంకం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## అక్కడ జగన్ మోసాలు - ఇక్కడ రజినీ వేషాలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు,సవాల్ స్వీకరించే దమ్ము లేదా..



**చిలకలూరిపేట, సిటిజన్ టైమ్స్,జులై 23**

పట్టణంలోని స్థానిక పత్తిపాటి గార్డెన్లో టిడిపి నాయకులు విలేకరుల సమావేశ నిర్వహించారు బాబు షూరిటీ – మోసం గారంటీ అనే పేరు మీద పేటలో ఒక సభను ఏర్పాటు చేసి, ప్రజల తిరస్కరణకు గురైన నాయకులందరినీ పోగేసి బాబు పాలన మీద, పుల్లారావు అభివృధి కార్యక్రమాల మీద అసత్య ప్రచారాలు చేసుకుంటూ ప్రజలను మరోమారు మోసం చేద్దాం అంటే, వైసీపీ నేతలను విశ్వసించే స్థితిలో ప్రజలు లేరని తెలుగుదేశం పార్టీ నేతలు పత్రికా సమావేశంలో తెలిపారు.ఈ ఏడాది కాలంలో బాబు షూరిటీ సరిగా అమలు చేయలేదని మీరు చేసిన ఆరోపణలకు సమాధానంగా ఇటీవల పత్రికా ముఖంగా టీడీపీ నేతలు మిమ్మల్ని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరడం జరిగింది. పస లేని ఆరోపణలు చేసిన మీకు, సదరు సవాల్ ను స్వీకరించే దమ్ము లేదు అని పార్టీ నేతలు తెలిపారు. ఇప్పటికైనా నిజాయితీగా ప్రజల కోసం పని చేయాలని, ఒక్కొక్క హామీని నిలబెట్టుకునే దిశగా పని చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి మీరు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టడానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉంటారని నేతలు తెలిపారు. ఇప్పటికైనా ఇటివల మీరు చేసిన అసత్య ఆరోపణలు అన్నీ అవాస్తవాలని ప్రజలకు తెలియజేయాలని, లేదా మీరే ఒక వేదిక, తేదీ, సమయం నిర్ణయిస్తే, ఈ ఏడాది పాటు కూటమి ప్రభుత్వం అమలుపరచిన హామీలపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలుగుదేశం పార్టీ నేతలు ప్రకటించారు. తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని చేస్తున్న జగన్ మోసాలు – పేటలో వేస్తున్న రజినీ వేషాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలుగుదేశం పార్టీ నేతలు తెలియజేశారు. ఒక్కొక్క హామీ అమలుకు అంకితభావంతో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పట్ల, నియోజకవర్గ అభివృద్ధి పట్ల నిరంతరం పాటు పడే మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పై ప్రజలకు అచంచలమైన విశ్వాసం ఉందని, అలాంటి వ్యక్తులపై నిందారోపణలు చేస్తే ఆకాశం మీద ఉమ్మిన చందాన ఉంటుందని పార్టీ నేతలు తెలిపారు.బాబు షూరిటీ – మోసం గారంటీ పేరుతో గ్రామాల్లో మీరు అసత్య ప్రచారాలు చేస్తే, జగన్ మోసాలు–రజినీ వేషాలు పేరిట మేము కూడా కార్యక్రమం చేపట్టి మిమ్మల్ని అడ్డుకుంటామని పార్టీ నేతలు హెచ్చరించారు. పత్రికా సమావేశంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్,జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, మద్దుమాల రవి, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటి తదితరులు పాల్గొనడం జరిగింది.

# గోకులం షెడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు, సిటిజన్ టైమ్స్,జులై 23**

గోకులం షెడ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయం నుండి గోకులం షెడ్ల నిర్మాణం పశు సంవర్ధక,ఉపాధిహామీ శాఖల ఏపీవో, ఏపీడీలతో క్షేత్ర సాయి సిబ్బంది పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారం వారం గోకులం షెడ్ల నిర్మాణ ప్రగతి పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలాలలో ఏన్ని పనులు ఆమోదించడం జరిగింది,ఎన్ని పనులు పూర్తి చేసాము,బిల్లులు జనరేటర్ అయిందా లేదా,పశువుల షెడ్ల గోడల నిర్మాణం ఎంతవరకు వచ్చాయో తెలియజేయాలని పేర్కొన్నారు.మార్కింగ్ చేసిన చోట పనులను వెంటనే ప్రారంభించాలని నాలుగు స్టేజీల్లో బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే ఎం.బుక్ రికార్డు చేసి బిల్లులు అప్లోడ్ చేయాలని నిధుల కొరత లేదని పాడి రైతులకు ఈ విషయంపై అవగాహన పెంచి నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనిచేయాలన్నారు. గోకులం షెడ్ల నిర్మాణంలో ఏపీడీలు ఏపీఓ లు మార్కింగ్ చేసిన వెంటనే పనులు ప్రారంభించేలా పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేసే విషయంలో కృషి చేయాలని ఆదేశించారు.700 గ్రామ పంచాయతీలలో 635 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారని ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్లు నివేదికలు సమర్పించాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2,795 పనులకు 62.93 కోట్ల నిధులతో 1,588 పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. 2025-26 ఈ ఆర్థిక సంవత్సరానికి గాను యాదమరి మండలానికి గాను 4.32 కోట్ల నిధులతో 190 గోకులం షెడ్లు మంజూరయ్యాయని గుడిపల్లె మండలానికి గాను 2.87 కోట్ల నిధులతో 125 గోకులం షెడ్లు మంజూరు అయ్యాయని, కుప్పం మండలానికి గాను 5.69 కోట్ల నిధులతో 248 గోకులం షెడ్లు మంజూరయినవని, శాంతిపురం మండలానికి గాను 2.99 కోట్ల నిధులతో 130 గోకులం షెడ్లు మంజూరయినవని ఆయన తెలిపారు.

# మంత్రికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వినతి



**శ్రీకాళహస్తి, సిటిజన్ టైమ్స్,జులై 23**

ఏర్పేడు మండలంలో గోవిందవరం- కొత్త వీరాపురం బ్రిడ్జి నిర్మించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కోరారు. శ్రీకాళహస్తి పర్యటనకు వచ్చిన మంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. రేణిగుంట-పాపనాయుడుపేట - శ్రీకాళహస్తి రోడ్డు విస్తరించాలని ప్రతిపాదించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

# రుయా హాస్పిటల్ అంతర్గత రోడ్లకు బి.టి.వేస్తున్న అధికారులు.



**తిరుపతి, సిటిజన్ టైమ్స్,జులై 23**

రాయలసీమలోనే పేద రోగుల పాలిట వరప్రదాయనిగా ఉన్న రుయా హాస్పిటల్ లోని అంతర్గత రోడ్లను తారు రోడ్లుగా మారుతున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు ఈ బి.టి.రోడ్లు వేస్తున్నట్లు తుడా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవీంద్ర తెలిపారు. రుయా హాస్పిటల్ డెవలపమెంట్ కమిటీ సమావేశాల్లో చర్చించిన మేరకు బి.టి.రోడ్లు వేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు బుధవారం బి.టి.రోడ్ల పనులను ప్రారంభించారు. తుడా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవీంద్ర, రుయా ఆర్.ఏం.ఓ. డాక్టర్ హరికృష్ణ ల పర్యవేక్షణలో ఈ పనులు సాగుతున్నాయి.

# 25, 26వ తేదీలలో టీటీడీ జూనియర్ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు.


**తిరుపతి, సిటిజన్ టైమ్స్,జులై 23**

టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాల, శ్రీ పద్మావతి జూనియర్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి జూలై 25, 26వ తేదీలలో ఉదయం 8 గంటలకు ఆయా కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. టీటీడీలో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల పిల్లలు, బాలమందిర్ పిల్లలు, సీటు వచ్చి వివిధ కారణాలతో మూడు విడతలలో కౌన్సెలింగ్‌కు హాజరు కానివారు, తిరుపతిలోని స్థానిక విద్యార్థి, విద్యార్థునులకు ప్రాధాన్యత ఉంటుంది. జూలై 25న 550 పైబడి మార్కులు వచ్చిన విద్యార్థులు, జూలై 26న 450 మార్కులు కంటే తక్కువ వచ్చిన విద్యార్థులు హాజరు కావచ్చు. కళాశాలలో మార్కుల ప్రాతిపదికన ప్రాధాన్యత ప్రకారం సీట్లు కేటాయిస్తారు. హాస్టల్ వసతి స్పాట్ అడ్మిషనుల వారికి కేటాయించరు, కావున ఈ విషయాన్ని విద్యార్థులు గమనించగలరు. ఇదివరకే ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, సంబంధిత కళాశాలలో సీట్లు మాత్రమే కావాల్సివారు, ధ్రువీకరణపత్రాలు, ఫీజులతో నేరుగా సంబంధిత జూనియర్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావాల్సి ఉంటుంది.

# కూటమి నేతల బాటలోనే బుద్ధి చెప్తాం... ఎమ్మెల్సీ మేరుగ మురళి

**గూడూరు, సిటిజన్ టైమ్స్,జులై 23**

తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్‌లోని నేదురుమల్లి సుబ్బిరామిరెడ్డి కళాభవన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం జరిగినది. కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ రాబోయేది వైకాపా ప్రభుత్వమే అని కూటమి నాయకులు వేస్తున్న బాటలోనే మనం కూడా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఏడాది పాలన చూద్దామని ఎదురు చూసామని, రాజకీయ సత్తా లేక కాదని అన్నారు. రానున్న అన్ని ఎన్నికల్లో గెలిచి కార్యకర్తలకు పూర్తి స్వేచ్ఛ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. నిరాధారమైన కేసులు పెడుతున్నారని, తనిపైనా బెదిరింపులు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సంతృప్తి

## మాజీ జెడ్పీ.టి.సి, ఎంపీపీ, నాయుడు రాంప్రసాద్.



**కావలి, సిటిజన్ టైమ్స్,జులై 23**

కూటమి ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తితో ఉన్నారని సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తున్నదని ప్రజలు మెచ్చే విధంగా రాష్ట్రంలో చంద్రన్న నాయకత్వంలో కావలి నియోజవర్గంలో ఎమ్మెల్యే కావ్య సూపర్ పాలన కొనసాగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ జె.డ్పి.టి.సి, ఎంపీపీ, నాయుడు రాంప్రసాద్. పేర్కొన్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సిరిపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి కూడా ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. దేశంలో, ఏరాష్ట్రంలో కూడా లేని విధంగా పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పింఛన్లు పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని, అందించామని అలాగే తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్న అంతమందికి కూడా ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున తల్లుల ఖాతాలకు జమ చేశారని అన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూడా అమలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి విలేజ్ ఇన్చార్జ్ జాలరావు, ప్రసాద్ నాయుడు, దయాకర్ నాయుడు,రవి, పరుసు తిరుపతి, వెంకటేశ్వర్లు, శోభన్, కన్ని కేశవులు, ఉప్పల శ్రీధర్ , తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తోపుడు బండ్ల వ్యాపారస్తుల సంఘం సిఐటియు నగర నూతన నాయకత్వం ఎన్నిక

## నూతన అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారి ప్రసాద్, పి బుజ్జి, మురళి





**తిరుపతి, సిటిజన్ టైమ్స్,జులై 23**

తోపుడుబండ్ల వ్యాపారస్తుల నగర 7 వ మహాసభలు బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సిఐటియు కార్యాలయంలో జరిగింది. ప్రతినిధుల సభ ప్రారంభానికి మునుపు యూనియన్ జండాను సిఐటియు నగర అధ్యక్షులు టి సుబ్రమణ్యం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభకు హాజరైన ప్రతినిధులతో అనేకంశాలపై సాయంత్రం వరకు చర్చలు జరిపి నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహాసభకు హాజరైనటువంటి సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు టీ సుబ్రమణ్యం, ఎన్ మాధవ్ మహాసభకు పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాలుగా తోపుడు బండ్ల వ్యాపారస్తులపట్ల వారి సమస్యలపై యూనియన్ చేసినటువంటి కృషి పోరాటాలను సమీక్షించడం రాబోయే మూడు సంవత్సరాలకు తోపుడు బండ్ల వ్యాపారస్తుల సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలి దానికి సంబంధించిన కార్యాచరణ రూపకల్పన చేయడం జరిగింది. 2014 పార్లమెంట్ చట్టం ప్రకారం తోపుడు బండ్ల వ్యాపారస్తులకు రక్షణ కల్పించాలని, మున్సిపల్ నుండి ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పోలీసులు అక్రమంగా రాస్తున్నటువంటి పిటీ కేసులు పూర్తిగా రద్దు చేయాలని అక్రమ గేటు వసూళ్లను రద్దు చేయాలని అనేక అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది. 27 మందితో కూడిన నగర కమిటీని 12 మందితో నగర నూతన ఆఫీస్ బేరర్స్ ను మహాసభకు హాజరైనటువంటి ప్రతినిధులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సంఘానికి సిఐటియు నుంచి గౌరవాధ్యక్షులుగా కే వేణుగోపాల్ నూతన అధ్యక్షులుగా నిర్మల్ ప్రసాద్, నూతన ప్రధాన కార్యదర్శిగా పి బుజ్జి, కోశాధికారిగా మురళి లను ఉపాధ్యక్షులుగా రామాంజులు, వెంకటేష్, సూరి, రియాజ్, మునిరత్నం, రాజ్ కుమార్, సహాయ కార్యదర్శులు దాము, శోభ, వెన్నెల, పార్క్ సెంటర్ శ్రీనివాసులు, ఈశ్వర్, సురేష్ నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన నాయకత్వం రాబోయే మూడేళ్ల పాటు తోపుడు బండ్ల వ్యాపారస్తుల సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు నిర్వహించాలని మహాసభ పిలుపునిచ్చింది.

# పాత కక్షలే గొడవలకు కారణం -సిఐటి చిన్న గోవిందు

**తిరుపతి, సిటిజన్ టైమ్స్,జులై 23**




తిరుపతి రూరల్ మండలం అవిలాల గ్రామానికి చెందిన అవిలెలి శ్రీనివాస యాదవ్ అలియాస్ శశి బీ.కామ్ తుది సంవత్సరం చదువుకుంటున్నాడు. జూన్ 3వ తేదీన అంబేడ్కర్ కాలనీలో జరిగిన గంగమ్మ జాతర సందర్భంగా అతనికి సంతు అలియాస్ కోడి అనే వ్యక్తితో వాగ్వాదం జరిగింది. ఆ సంఘటనపై పగ పెంచుకున్న సంతు అనే నిందితుడు, అతనికి అనుకూలంగా ఉన్న వ్యక్తులతో కలిసి దాడికి పాల్పడ్డారు. 23 వ తరికన 1:30 గంటల సమయంలో బాధితుడు తన మిత్రుడితో కలిసి వాటర్ బాటిల్ తేయడానికి వెళ్లిన సమయంలో, నిందితులు సంతు, అజయ్, తేజ, పునీత్ ,మరికొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కలిసి బాధితుడిని గుర్తించి అతడిపై దాడి చేసి, బలవంతంగా ఆటోలో తీసుకెళ్లారు. అనంతరం చందరగిరి మండలం తండవాడ శనంబట్టల రోడ్డులో ఓ వెంచర్ ప్రాంతంలోకి తరలించి, అక్కడ మరో నాలుగు మంది కలిపి మొత్తం పది మంది కలిసి బాధితుడిని ఘోరంగా కొట్టారు, చైన్, చేతులు కాళ్లతో చితక్కొట్టారు. హత్య చేయడానికి యత్నించారు. సదరు బాధితుడి మిత్రులు అతన్ని వెతికుతూ అక్కడకు వచ్చి చూడగానే, నిందితులు అక్కడి నుండి పరారయ్యారు,బాధితుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు ఎంఆర్ పల్లి పోలీసులు సిఐటి చిన్న గోవిందా కేసు నమోదు చేసి ఈ కేసు పగతో కూడిన దాడి గా భావించి,నిందితులను పట్టుకునే చర్యలు ముమ్మరం చేస్తూ వారిని పట్టుకోవడానికి ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశామన్నారు. నిందితులు సంతు అలియాస్ కోడి,అజయ్,తేజ పునీత్,ఇతర గుర్తుతెలియని 6 మంది పైన కేసు పెట్టామని మీడియా వారికి తెలిపారు.

# మా భూములకు రక్షణ కల్పించండి


## - యానాది సంఘం నాయకులు




**గూడూరు, సిటిజన్ టైమ్స్,జులై 23**

సైదాపురం మండలం కమ్మవారిపల్లి గ్రామంలో అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా ఖాళీ చేయించేందుకు రెవెన్యూ అధికారులు చేస్తున్న ప్రయత్నాలను యానాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పదేపదే అధికారులు నోటీసులు పంపుతూ తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని,తమకు న్యాయం చేయాలంటూ యానాదులు విలపిస్తున్నారు. ఈ విషయాన్ని స్థానికులు యానాదుల సంక్షేమ సంఘానికి తెలియజేయగా సంఘం ప్రతినిధులు గ్రామాన్ని సందర్శించి, బాధితులతో మాట్లాడారు. అనంతరం సైదాపురం ఎమ్మార్వోను కలిసి భూములపై వివరణ కోరారు. తమ పొలాల జోలికి వస్తే ఆత్మహత్యలే శరణమని యానాదులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణం జోక్యం చేసుకొని తమ సాగుబాటుకు భరోసా కల్పించాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు కెసి. పెంచలయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తలపల మల్లికార్జునరావు, మహిళా నేత ఉష, పలువురు స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

# చెన్నై జాతీయ రహదారిపై స్కార్పియో వాహనం దగ్ధం



**సూళ్లూరుపేట, సిటిజన్ టైమ్స్,జులై 23**

దొరవారిసత్రం మండల పరిధిలోని కలకత్తా- చెన్నై జాతీయ రహదారి సమీపంలో ఉన్న నెమలి మిట్ట అగ్రహారం వద్ద బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో స్కార్పియో వాహనంలో అకస్మాత్తుగా మంటలు చెలరేకి కాలిపోయింది. వివరాల మేరకు నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపుకు చెందిన ఓ వ్యక్తి సూళ్లూరుపేట నుండి నాయుడుపేట వైపు స్కార్పియో వాహనం నడుపుకుంటూ అగ్రహారం గ్రామ సమీపంలోకి వచ్చేలోపు మంటలు ప్రారంభమయ్యాయి. వెంటనే కారు నుండి దిగి ప్రాణం దక్కించుకున్నాడు. తీవ్రంగా మంటలు అంటుకోవడంతో టైర్లు పేలి భారీ శబ్దం ఏర్పడింది. మంటలు అదుపు చేయడానికి ఫైర్ వాహనం అక్కడికి చేరుకునే లోపు పూర్తిగా కాలిపోయింది. అయితే ఇంజన్ లోపల ఉన్న బ్యాటరీ బయట తీసి ఉండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. మంటల చెలరేగుతున్నప్పుడు బ్యాటరీని తీసే అవకాశం లేకపోయినా బ్యాటరీ బయట ఉండడం చూసి చూసిన వారంతా పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. వాహనం డ్రైవింగ్ సీట్ లో ఒకరే ఉండడంతో వెంటనే బయటపడగలిగారు ఈ సంఘటనపై దొరవారిసత్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డేంజర్ లో శ్రీలీల కెరీర్..?

ధమాకా బ్యూటీ శ్రీలీల కెరీర్ డేంజర్ జోన్ లో ఉందా అంటే అవుననే చెప్పాలి. ఎందుకంటే శ్రీలీల సినిమాలు మొదలో సక్సెస్ అందుకున్నాయి కానీ రాను రాను ఆమె సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి ఫలితాలు ఇవ్వట్లేదు. తన డాన్స్ ఎనర్జీతో మెప్పిస్తున్నా కూడా ఎందుకో శ్రీలీల సినిమాలు సూపర్ హిట్ అవ్వట్లేదు. శ్రీలీల రీసెంట్ గా జూనియర్ సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో కిరీటికి జతగా నటించింది శ్రీలీల. వైరల్ వయ్యారి సాంగ్ తో జూనియర్ సినిమా చూసేందుకు బజ్ తెచ్చినా కూడా సినిమా మాత్రం మొదటి షో నుంచే రొటీన్ సినిమా అనే టాక్ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో శ్రీలీల రోల్ కేవలం డాన్స్ ల వరకే అనేలా ఉంది. శ్రీలీల సినిమాలో ఉంటే సాంగ్స్ సూపర్ హిట్.. డాన్స్ లు దద్దరిల్లిపోతాయి. కానీ సినిమాల్లో మాత్రం అంత స్టఫ్ ఉండట్లేదు.





మేఘ చంద్ర పాత్రలో కోమలీ ప్రసాద్ యొక్క స్టైలిష్ అవతార్‌లు తప్పవు



తమన్నా భాటియా గ్లామర్‌ని పునర్నిర్వచించింది

గుంటూరు కారం సినిమా తర్వాత శ్రీలీల పెద్దగా సినిమా ఆఫర్లు అందుకోలేదు. వరుస ఫ్లాపులు ఆమె కెరీర్ ని రిస్క్ లో పడేస్తున్నాయి. కేవలం డాన్స్ లు, సినిమాకు ఉపయోగపడని సీన్స్ ఉన్నంత మాత్రాన హీరోయిన్ కి క్రేజ్ వస్తుందని చెప్పడం కష్టం. మరి శ్రీలీల ఎందుకు స్టోరీ సెలక్షన్ లో అంత తొందరపడుతుందని అనుకుంటున్నారు. కేవలం రెమ్యునరేషన్ ల కోసమే అయితే ఇలానే కెరీర్ మూడు నాళ్ల ముచ్చట అవుతుంది. అలా కాకుండా కాస్త కథాబలం ఉన్న సినిమాలు, పాత్రలు చేస్తేనే శ్రీలీల కొన్నాళ్లు సినిమాలు చేయగలుగుతుంది.

జూనియర్ శ్రీలీల ఫాలోవర్స్ ని కూడా డిజప్పాయింట్ చేసింది. ఇక అమ్మడు ప్రస్తుతం మాస్ మహారాజ్ తో మాస్ జాతర సినిమా చేస్తుంది. ఆ సినిమాతో అయినా హిట్ కొడుతుందేమో చూడాలి. ఇదే కాదు శ్రీలీల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తుంది. హరీష్ శంకర్ డైరెక్షన్ లో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. అది ఎలాగు పవర్ స్టార్ సినిమా కాబట్టి దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శ్రీలీలను మళ్లీ సరైన ట్రాక్ లో పెట్టే బాధ్యత రవితేజ, పవన్ కళ్యాణ్ సినిమాలు తీసుకున్నాయి. ఆ రెండు సినిమాలు సక్సెస్ అయితే మళ్లీ శ్రీలీల తెలుగులో దూకుడు పెంచే అవకాశం ఉంటుంది.

## గార్డ్ ఆఫ్ హానర్‌తో గౌరవం: ఓటమితోనే రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు




వెస్టిండీస్ విధ్వంసకర ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగిసింది. బుధవారం (జూలై 23) ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 తర్వాత రస్సెల్ సొంతగడ్డపై గ్రాండ్ గా గుడ్ బై చెప్పాడు. మ్యాచ్ కు ముందు రస్సెల్ కు అరుదైన గౌరవం లభించింది. జమైకా వేదికగా ముగిసిన రెండో టీ20 మ్యాచ్ కు ముందు వెస్టిండీస్, ఆస్ట్రేలియా క్రికెటర్లు గార్డ్ ఆఫ్ హానర్ తో గౌరవించారు. తన ఫేర్ వెల్ మ్యాచ్ లో రస్సెల్ కు విండీస్ క్రికెట్ బోర్డు ట్రోఫీతో పాటు బ్యాట్ ను గిఫ్ట్ గా ఇచ్చి సత్కరించింది. తన చివరి మ్యాచ్ ను రస్సెల్ ఓటమితో ముగించడం విచారకరం.

ఆస్ట్రేలియాతో జరిగిన తన చివరి మ్యాచ్ లో రస్సెల్ తన విధ్వంసాన్ని చూపించాడు. కేవలం 15 బంతుల్లోనే 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 35 పరుగులు చేసి ఆసీస్ బౌలర్లపై ఆధిపత్యం చూపించాడు. బౌలింగ్ లో ఒక ఓవర్ వేసి 16 పరుగులు సమర్పించుకున్నాడు. ఆస్ట్రేలియాతో 5మ్యాచ్ ల టీ20 సిరీస్ కు ముందు గురువారం (జూలై 18) విండీస్ క్రికెట్ రస్సెల్ రిటైర్మెంట్ గురించి తెలుపుతూ అతని రిటైర్మెంట్ వార్తను నివాళి పోస్ట్‌తో వెల్లడించింది. జమైకాకు చెందిన రస్సెల్ తన చివరి రెండు మ్యాచ్ లు తన సొంతగడ్డ సబీనా పార్క్‌లో ఆడి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాడు. అయితే రెండు మ్యాచ్ ల్లోనూ వెస్టిండీస్ ఓడిపోయింది.

2010 లో రస్సెల్ తన టెస్ట్ క్రికెట్ ద్వారా తన అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. గాలేలో శ్రీలంకపై ఆడిన ఈ టెస్ట్ రస్సెల్ కెరీర్ లో మొదటిది అదే చివరిది. 2011లో వన్డే, టీ20 ల్లో అరంగేట్రం చేశాడు. ముఖ్యంగా టీ20 క్రికెట్ లో రస్సెల్ విధ్వంసకర ఆటగాడిగా ప్రపంచ క్రికెట్ లో తనదైన ముద్ర వేశాడు. వెస్టిండీస్ తరపున ఓవరాల్ గా 86 టీ20 మ్యాచ్ లాడిన ఈ విడీస్ విధ్వంసకర వీరుడు 22.00 సగటుతో 1,122 పరుగులు చేశాడు. 163.08 స్ట్రైక్ రేట్‌తో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. బౌలింగ్ లోనూ తన మార్క్ చూపిస్తూ 30.59 సగటుతో 61 వికెట్లు కూడా పడగొట్టాడు. 56 వన్డేల్లో 2229 పరుగులు చేశాడు. 2012, 2016లో వెస్టిండీస్ జట్టు ఐసీసీ టీ20 వరల్డ్ కప్ గెలుచుకున్న జట్టులో రస్సెల్ సభ్యుడు.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే బుధవారం (జూలై 23) జరిగిన రెండో టీ20 వెస్టిండీస్ పై ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో అలవోకగా గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. బ్రాండం కింగ్ (51) హాఫ్ సెంచరీ చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రస్సెల్ 36 పరుగులు చేసి వేగంగా ఆడాడు. మిగిలిన వారు విఫలమయ్యారు. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 15.2 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసి గెలిచింది. జోష్ ఇంగ్లిస్(77), గ్రీన్ (56) భారీ భాగస్వామ్యంతో ఆస్ట్రేలియా విజయాన్ని అందుకుంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో ప్రస్తుతం ఆస్ట్రేలియా 2-0 ఆధిక్యంలో ఉంది.

## తొలి సెషన్ మనదే.. ఇంగ్లాండ్‌కు వికెట్ ఇవ్వని జైశ్వాల్, రాహుల్




మాంచెస్టర్ వేదికగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా నిలకడగా ఆడుతోంది. బుధవారం (జూలై 23) ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో ప్రారంభమైన ఈ మ్యాచ్ లో తొలి రోజు తొలి సెషన్ లో టీమిండియా ఆధిపత్యం చూపించింది. ఓపెనర్ రాహుల్, జైశ్వాల్ పట్టుదలగా ఆడడంతో తొలి రోజు లంచ్ సమయానికి 26 ఓవర్లలో భారత జట్టు వికెట్ నష్టపోకుండా 78 పరుగులు చేసింది. రాహుల్ (40), జైశ్వాల్ (36) క్రీజ్ లో ఉన్నారు. ఈ సెషన్ లో ఇంగ్లాండ్ బౌలర్లు ఎంతలా శ్రమించినా టీమిండియా వికెట్ తీయలేకపోయారు.

**ఆచితూచి ఆడిన రాహుల్, జైశ్వాల్:**

తొలి రోజు పిచ్ సీమర్లకు అనూకూలంగా ఉందని భావించిన స్టోక్స్.. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఈ సిరీస్ లో వరుసగా నాలుగో సారి టాస్ ఓడిపోయిన గిల్ సేన బ్యాటింగ్ కు వచ్చింది. ఓపెనర్లు జైశ్వాల్, రాహుల్ ఇద్దరూ కూడా ఆచితూచి ఇన్నింగ్స్ ఆరంభించారు. ఇద్దరూ కూడా ఎలాంటి అనవసర షాట్స్ ఆడకుండా జాగ్రత్తగా బ్యాటింగ్ చేశారు. ఒక ఎండ్ లో రాహుల్ పర్వాలేదనిపించినా.. మరో ఎండ్ లో జైస్వాల్ పూర్తిగా డిఫెన్సివ్ కే పరిమితమయ్యాడు. దీంతో పరుగుల వేగం తగ్గింది. తొలి 10 ఓవర్లలో 27 పరుగులే రాబట్టిన టీమిండియా.. తర్వాత 10 ఓవర్లలో మరో 27 పరుగులు చేసింది. లంచ్ కు ముందు మన ఓపెనర్లు జాగ్రత్తగా ఆడడంతో ఈ సెషన్ ను వికెట్ లేకుండానే ముగించింది. ఈ మ్యాచ్ ఇంగ్లాండ్ ప్లేయింగ్ 11లో షోయబ్ బషీర్ స్థానంలో ఆల్ రౌండర్ లియాన్ డాసన్ జట్టులోకి వచ్చాడు. మరోవైపు ఇండియా ఈ మ్యాచ్ లో టీమిండియా మూడు మార్పులతో బరిలోకి దిగుతుంది. కరుణ్ నాయర్ స్థానంలో సాయి సుదర్శన్.. ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ నితీష్ రెడ్డి స్థానంలో శార్దూల్ ఠాకూర్.. గాయపడిన ఆకాష్ దీప్ స్థానంలో అనుషూల్ కంబోజ్ ప్లేయింగ్ 11లో చోటు దక్కించుకున్నారు.

## అఫ్ఘాన్ టీ20 మ్యాచ్ లో తండ్రీకొడుకులు.. ఫస్ట్ బాల్ కే సిక్స్ కొట్టిన కొడుకు..





అఫ్ఘనిస్థాన్ క్రికెట్ లో ఓ అరుదైన సంఘటన చోటుచేసుకుంది. టీ20 టోర్నమెంట్ లో తండ్రీకొడుకులు కలిసి ఆడుతున్నారు. తండ్రి రిటైర్మెంట్ ప్రకటించిన కొన్నేళ్ల తర్వాత కొడుకు అదే జట్టుకు ప్రాతినిథ్యం వహించడం తెలిసిందే. కానీ తండ్రీకొడుకులు కలిసి ఆడడం, అదీ ఫేమస్ టోర్నమెంట్ లో ప్రత్యర్థులుగా బరిలోకి దిగడం మాత్రం అరుదనే చెప్పొచ్చు. అఫ్ఘనిస్థాన్ ప్రీమియర్ టీ20 క్రికెట్ టోర్నీ అయిన స్పాగేజా క్రికెట్ లీగ్ లో ఈ అరుదైన ఘటన చోటుచేసుకుంది. అఫ్ఘనిస్థాన్ జట్టులో ఆల్ రౌండర్ గా రాణిస్తున్న మొహమ్మద్ నబీ (40) ఈ టోర్నీలో మిస్ ఐనక్ రీజియన్ జట్టు తరపున ఆడుతుండగా.. ఆయన కొడుకు హసన్ ఐసాఖిల్ (18) అమో రీజియన్ జట్టులో ఆడుతున్నాడు. తాజాగా ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరగగా.. నబీ బౌలింగ్ చేశాడు. అటువైపు ఆయన కొడుకు ఐసాఖిల్ బ్యాటింగ్ చేశాడు. అయితే, తండ్రి వేసిన తొలి బంతినే ఐసాఖిల్ సిక్సర్ గా మలిచాడు. సాధారణంగా కొడుకు సిక్స్ కొడితే ఏ తండ్రికైనా సంతోషమే. స్టాండ్స్ లో ఉండి చూస్తుంటే నబీ కూడా సంతోషంతో చప్పట్లు చరిచేవాడేమో కానీ తాను వేసిన బంతిని కొడుకు సిక్సర్ కొట్టడంతో ఎలాంటి ఎక్స్ ప్రెషన్ ఇవ్వలేదు. ఆ ఓవర్ లో నబీ మొత్తం 12 పరుగులు ఇవ్వగా.. ఈ మ్యాచ్ లో ఐసాఖిల్ హాఫ్ సెంచరీ (36 బంతుల్లో 52 పరుగులు) చేశాడు.

CITIZENS TIMES TELUGU DAILY Printed, Published and Owned by M.S.R.PATNAIK, D.NO.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony,visakhapatnam-530016, Printing at Padmaja Printing Press, D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Andhra Published D.No.44-22-15/1, Near Ramalayam Veedhi, Rly New Colony, Visakhapatnam-530016, Chief Editor SANDEEP KUMAR, Cell No: 99664 47776 RNI No: APTEL 28868/2009